# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

పదియవ పాఠము

## అస్తిత్వ దృష్టికోణము: మంచిని ఎంచుకొనుట

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ............................................ 1

జ్ఞానమును సంపాదించుట ............................................ 3

అనుభవము ............................................ 3

భౌతిక ............................................ 4

మానసిక ............................................ 6

ఊహ ............................................ 7

సృజనాత్మకత ............................................ 7

కాలము ............................................ 9

దూరం ............................................ 10

జ్ఞానమును సమీక్షించుట ............................................ 11

తర్కము ............................................ 11

మనస్సాక్షి ............................................ 14

భావోద్వేగాలు ............................................ 17

జ్ఞానమును అనువర్తించుట ............................................ 20

హృదయము ............................................ 20

కట్టుబాట్లు ............................................ 21

కోరికలు ............................................ 22

చిత్తము ............................................ 25

ముగింపు ............................................ 28





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

పదియవ పాఠము

అస్తిత్వ దృష్టికోణము: మంచిని ఎంచుకొనుట

## ఉపోద్ఘాతం

సరియైన పనిని చేయలేకపోవుటకు ప్రజలు చెప్పు సాకులన్నిటిని గూర్చి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిల్లలు హోంవర్క్ చేయనప్పుడు, లేక ఉద్యోగులు తమ ఉద్యోగాలను చేయనప్పుడు, లేక స్నేహితులు తమ వాగ్దానముల మీద నిలబడనప్పుడు, వారు ఏమిట చెబుతారు? వారికి కావలసినంత సమాచారం అందియుండకపోవచ్చు, కాబట్టి వారు "నాకు తెలియదు" అని సాకు చెప్పవచ్చు. లేక వారికి అందిన సమాచారమును వారు అర్థము చేసుకోలేకపోతే, వారు "అలా చేయాలని నాకు తెలియలేదు" అనవచ్చు. లేక వారు ఒక తప్పు పనిని చేయుటకు నిర్ణయించుకొని, "ఏమి చేయాలో నాకు తెలియలేదు" అని ఒప్పుకోవచ్చు. సరే, వాస్తవము ఏమిటంటే తుదకు సరియైన పనిని చేయుటకు, మధ్యలో మనము అనేక ఇతర పనులను కూడా చేయవలసియుంటుంది. మనము సరియైన సమాచారమును పొందాలి, దానిని సరిగా సమీక్షించాలి, మరియు దానిని సరియైన రీతిలో అనువర్తించాలి.

*బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట* అను మన పాఠ్యక్రమములో ఇది పదవ పాఠము. మరియు ఈ పాఠమునకు "అస్తిత్వ దృష్టికోణము: మంచిని ఎంచుకొనుట" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, క్రైస్తవులు నైతికమైన నిర్ణయములను ఏవిధంగా తీసుకుంటారో విశదీకరిద్దాము — మంచిని మనము ఎలా ఎన్నుకొంటాము. మరియు మన వ్యక్తిగత సామర్థ్యములు మరియు పరిమాణశక్తులు ఈ ఎంపికలకు ఏ విధముగా తోడ్పడతాయో మరి విశేషముగా చూద్దాము.

నైతిక వివేచనలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయుంటుంది అని ఈ పాఠములన్నిటిలో మేము బోధించుచున్నాము. మరియు ఈ మాదిరిలోని మూడు విషయములను మనము ఉద్ఘాటించుచున్నాము: దేవుని వాక్యము, పరిస్థితి, మరియు వ్యక్తి.

దేవుని వాక్యము మీద దృష్టిపెట్టి మనము నీతిశాస్త్రమును ఆశ్రయించినప్పుడు, మనము నిర్ణాయక దృష్టికోణమును ఉపయోగించుచున్నాము. మరియు వాస్తవములు, లక్ష్యములు మరియు మాధ్యమాలు వంటి పరిస్థితుల మీద మనము దృష్టిపెట్టినప్పుడు, మనము పరిస్థితుల దృష్టికోణమును ఉపయోగించుచున్నాము. చివరిగా, నైతిక నిర్ణయములను తీసుకొను వ్యక్తుల మీద మనము దృష్టిపెట్టినప్పుడు, మనము విషయములను అస్తిత్వ దృష్టికోణము దృష్ట్యా చూస్తున్నాము. ఈ దృష్టికోణములలో ప్రతిది దేవునిని గూర్చి, మన సందర్భమును గూర్చి, మరియు మన వ్యక్తిత్వములను గూర్చి సమాచారమును ఇచ్చుట ద్వారా మన నైతిక ఎంపికలకు తోడ్పడుతుంది. మరియు ఇవన్నీ దగ్గర



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంబంధము కలిగియున్నవి. ఈ పాఠములో, మరొకసారి మనము అస్తిత్వ దృష్టికోణమును చూద్దాము, మరియు ఈ సారి మంచిని చేయుటకు ఎంచుకొను ప్రక్రియలో మన వ్యక్తిగత ప్రావీణ్యతలను ఉపయోగించు విధానము మీద దృష్టిపెడదాము.

నైతిక నిర్ణయములను తీసుకొనుటకు మానవులు పలు విధములైన పరిమాణశక్తులను మరియు సామార్థ్యములను ఉపయోగిస్తారు. ఈ పాఠములో, ఈ సామర్థ్యములను మనము అస్తిత్వ ప్రావీణ్యతలు అని పిలుద్దాము. ఈ ప్రావీణ్యతలను వర్ణించుటకు అనేక మార్గములు ఉన్నాయి, కాని వాటిని ఏడు పరిమాణశక్తులు మరియు సామర్థ్యముల దృష్ట్యా క్రోడీకరిద్దాము: అనుభవము, ఊహ, తర్కము, మనస్సాక్షి, భావోద్వేగాలు, హృదయము, మరియు చిత్తము. ఇప్పుడు, ఈ అస్తిత్వ ప్రవీణతల మధ్య ఎంతో అతివ్యాప్తి ఉన్నది. అవి లోతుగా పరస్పర సంబంధము కలిగి, పరస్పర ఆధారితముగా ఉన్నవి. అయినను, ప్రతి ఒక్కటి దాననంతట అదే పనిచేస్తుంది, కాబట్టి నీతిశాస్త్రములో ప్రతి ప్రావీణ్యత పోషించు ప్రాముఖ్యమైన పాత్రలను చూచుట సహాయకరముగా ఉంటుంది.

ఈ పాఠములో, నైతిక నిర్ణయములను తీసుకొనుటలో మన అస్తిత్వ ప్రావీణ్యనతలు సాధారణముగా మనకు సహాయముచేయు ప్రధానమైన విధానముల ఆధారంగా వాటిని మనము విభాగిద్దాము. ఈ విభాగములు కొంత వరకు కృత్రిమమైనవి, ఎందుకంటే మార్గములోని ప్రతి అడుగులో మన సామర్థ్యములు మరియు పరిమాణశక్తులు అన్ని పనిచేస్తూనే ఉంటాయి. అయితే కొన్ని పనులను చేయుటకు కొన్ని ప్రావీణ్యతల మీద మనము ప్రధానముగా ఆధారపడతాము అను మాట కూడా వాస్తవమే, కాబట్టి నైతికమైన ఎంపికలను చేయు ప్రక్రియను గూర్చి ఆలోచించునప్పుడు ఈ విభాగములు మనకు సహాయపడగలవు.

మంచిని ఎంచుకొనుట అను ఆలోచనను మనము విశదీకరించుచుండగా, నిర్ణయములను తీసుకొను ప్రక్రియలో మన అస్తిత్వ ప్రావీణ్యతలు పనిచేయు మూడు ప్రధానమైన దశల మీద దృష్టిపెడదాము. మొదటిగా, మన పరిస్థితిని గూర్చి, స్వయంగా మనలను గూర్చి మరియు దేవుని వాక్యమును గూర్చి జ్ఞానమును సంపాదించునప్పుడు మనము ఉపయోగించు ప్రధానమైన ప్రావీణ్యతలను చూద్దాము. రెండవదిగా, ఈ జ్ఞానమును సమీక్షించుటకు లేక పరిశీలించుటకు మనము సాధారణంగా ఉపయోగించు పరిమాణశక్తులను మరియు సామర్థ్యములను పరిగణిద్దాము. మరియు మూడవదిగా, నైతికమైన నిర్ణయములను తీసుకొనుట ద్వారా మన జ్ఞానమును అనువర్తించునప్పుడు మనము ఉపయోగించువాటి మీద దృష్టిపెడదాము. జ్ఞానమును సంపాదించునప్పుడు మనము ఉపయోగించు ప్రధానమైన ప్రావీణ్యతలను చూస్తూ ఆరంభిద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# జ్ఞానమును సంపాదించుట

జ్ఞానము సంపాదించుటలో అత్యంత ప్రాముఖ్యమైన రెండు ప్రావీణ్యతలను మనము పరిగణిద్దాము. మొదటిగా, మనము అనుభవము మీద ఎలా ఆధారపడతామో పరిగణిద్దాము. మరియు రెండవదిగా, మన ఊహ మన జ్ఞానమునకు తోడ్పడు విధానములను పరిగణిద్దాము. నైతికమైన నిర్ణయములను తీసుకొనునప్పుడు మనము కలిగియుండవలసిన జ్ఞానమును పొందుకొనుటలో మన అనుభవము మనకు సహాయము చేయు విధానములను చూస్తూ ఆరంభిద్దాము.

## అనుభవము

ఇది ఎంత స్పష్టముగా కనిపించినా, నీతిశాస్త్ర అధ్యయనములో మానవులు అనేక రకముల అనుభవాల ద్వారా జ్ఞానమును సంపాదిస్తారు అను విషయమును గుర్తుంచుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. ప్రజలను చూసే, వారితో మాట్లాడే అనుభవము మనకు ఉన్నది కాబట్టి ప్రజలు మనకు తెలుసు. భావోద్వేగాలు ఎలా ఉంటాయో మనకు తెలుసు ఎందుకంటే మనము భయమును, ప్రేమను, కోపమును, మొదలగువాటిని అనుభవించాము. కొన్ని సన్నివేశములలో గుండా మనము ప్రయాణిస్తాము కాబట్టి, వాటిని స్వయంగా అనుభవిస్తాము కాబట్టి అవి మనకు తెలుసు. మరికొన్ని విషయములు మనకు పరోక్షముగా తెలిసియున్నవి, ఎందుకంటే వారొక మాధ్యమము ద్వారా వాటిని గూర్చి చదివిన లేక వాటిని గూర్చి నేర్చుకొనిన అనుభవము మనకు ఉన్నది. ఈ పాఠములో మనము అనుభవమును గూర్చి మాట్లాడుచుండగా, ఇవి మరియు ఇతర అనుభవాలు మన మనస్సులో ఉంటాయి.

అనుభవాలలోని ఈ విభిన్నమైన కోణములను క్రోడీకరించుటకు, అనుభవమును మనము వ్యక్తులు, వస్తువులు మరియు సన్నివేశములను గూర్చిన అవగాహన అని నిర్వచిద్దాము. ప్రతి అనుభవము అది దేవుని గూర్చినదియైన, మన చుట్టూ ఉన్న లోకమును గూర్చినదైనా, లేక మనలను గూర్చినదైనా ఎంతో కొంత జ్ఞానమును కలిగిస్తుంది. మరియు ఈ జ్ఞానము మంచి చెడ్డలను వివేచించుటలో మనకు సహాయము చేస్తుంది.

అనుభవమును మనము మరింత వివరముగా పరిగణించుచుండగా, మనము రెండు దిశలలో చూద్దాము. మొదటిగా, మన చుట్టూ ఉన్న లోకముతో మనము చేయు భౌతిక లేక ఇంద్రియ సంకర్షణల మీద దృష్టిపెడదాము. మరియు రెండవదిగా, మనము మన మానసిక అనుభవములు, అనగా మన మనస్సులలో ఉన్న అనుభవాలను గూర్చి మాట్లాడదాము. మన చుట్టూ ఉన్న లోకముతో మన భౌతిక సంకర్షణలను చూస్తూ ఆరంభిద్దాము.

### భౌతిక

లోకముతో మన భౌతిక సంకర్షణ మన ఇంద్రియ జ్ఞానము ద్వారా జరుగుతుంది — అవి మన కనుచూపు, వినికిడి, వాసన, రుచి మరియు స్పర్శ. ఈ ఐదు ఇంద్రియాలు దేవుడు, ప్రజలు, వస్తువులు, మన వాతావరణం, మరియు మన చుట్టూ జరుగు ప్రధానమైన సన్నివేశములను గూర్చి సమాచారమును అందుకొనుటకు ప్రధానమైన మార్గములను సూచిస్తాయి. ఉదాహరణకు, ఇతర ప్రజలను చూస్తాము కాబట్టి, వారితో మాట్లాడతాము కాబట్టి, మరియు వారిని తాకుతాము కాబట్టి వారిని గూర్చి మనకు తెలుసు. మనము వాటిని చూచుట ద్వారా, వాటిని గూర్చి చదువుట ద్వారా, లేక వాటిని గూర్చిన నివేదికలను వినుట ద్వారా సన్నివేశములను గూర్చి నేర్చుకుంటాము. ఆయన వాక్యమును చదువుట ద్వారా, ఇతరులు ఆయనను గూర్చి మాట్లాడినప్పుడు వినుట ద్వారా, మరియు ఆయన సృష్టి యొక్క వైభవమును గమనించుట ద్వారా మనము దేవుని మహిమను గూర్చి నేర్చుకుంటాము.

అవును, లేఖనము కొన్నిసార్లు మన ఇంద్రియముల యొక్క పరిమితులను ఎత్తి చూపుతుంది. ఉదాహరణకు, 2 కొరింథీ. 5:6లో పౌలు ఇలా వ్రాశాడు:

> వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము (2 కొరింథీ. 5:6).

ఇక్కడ పౌలు సూచించినట్లు, మన రక్షణ యొక్క భవిష్యత్తును గూర్చి మనకు జ్ఞానమునిచ్చు విషయములో మన ఇంద్రియముల యొక్క సామర్థ్యము పరిమితమైయున్నది. అవును, దేవుని వాక్యమును చదువుటకు మనము మన కనుచూపును ఉపయోగిస్తాము, కాని దేవుని వాక్యము సత్యమైయున్నది అను నిర్ధారణకు వచ్చుటకు ఇంద్రియ జ్ఞానము చాలదు — దీనికి సూటైన ఇంద్రియ అనుభవమునకు వెలుపల ఉన్న విషయముల మీద విశ్వాసము మరియు నమ్మకము అవసరమైయున్నవి.

అయితే ఈ పరిమితులను మినహాయిస్తే, జ్ఞానమును సంపాదించుటకు దేవుడు మన ఇంద్రియములను ప్రాముఖ్యమైన పరికరాలుగా ఇచ్చాడు. ఫలితంగా, మన భావనలు ఆధారయోగ్యమైనవిగా ఉండి, దేవుని గూర్చి, మన చుట్టూ ఉన్న సృష్టిని గూర్చి, మరియు స్వయంగా మనలను గూర్చి నిజమైన విషయములను మనకు బోధిస్తాయి. ఇప్పుడు, మానవాళి పాపములోనికి పతనమగుట మన ఇంద్రియా జ్ఞానమును ప్రభావితము చేసింది అను విషయమును మనము తెలిసుకొనవలసియున్నది. అనారోగ్యము మరియు ఇతర బలహీనతలు మన భౌతిక సామర్థ్యములను పరిమితము చేయుట మాత్రమే కాదుగాని, కొన్నిసార్లు మనము భ్రమలను కూడా ఎదుర్కొంటాము. కొన్నిసార్లు మనము అసలు అక్కడ లేనిదానిని వింటాము లేక చూస్తాము లేక అనుభవిస్తాము. అయితే సాధారణంగా, మన ఇంద్రియములు ఆధారయోగ్యమైనవే. 1 యోహాను 1:1-3లో యోహాను మాటలను పరిగణించండి:

> జీవవాక్యమునుగూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమునుగూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియ పరచుచున్నాము. మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచినదానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితోకూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది (1 యోహాను 1:1-3).

చూపు, వినికిడి, మరియు స్పర్శ అతనికి మరియు ఇతరులకు యేసును గూర్చిన నిజమైన జ్ఞానమును ఇచ్చిన ఆధారయోగ్యమైన ఇంద్రియములు అయ్యున్నవి అని యోహాను మాట్లాడుతున్నాడు. ఈ విధముగా, యోహాను మాటలను చదివినవారు యోహాను మాటలను విపేచించుటకు, అతని సాక్ష్యమును వినుటకు మరియు చదువుటకు తమ జ్ఞానమును ఉపయోగిస్తారు, తద్వారా వారు కూడా సత్యమును గూర్చిన జ్ఞానమును పొందుకోవచ్చు.

అదే విధముగా, కీర్తనలు 34:8 ఈ మాటలతో మనలను ప్రోత్సహిస్తుంది:

> యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి (కీర్తనలు 34:8).

ఇక్కడ దావీదు బోధించినట్లు, మనకు తినుటకు ఆహారము ఉండుట దేవుడు మంచివాడు అనుటకు రుజువైయున్నది; ఆయన మనలను ప్రేమించుచున్నాడు మరియు మన కొరకు సమకూర్చుతాడు అని ఇది మనకు బోధిస్తుంది. మనము దేవుని భౌతికముగా చూడలేకపోయినప్పటికీ, ఆయన మంచితనమును గూర్చి మనము కలిగియున్న అవగాహనను అలంకార రూపములో చూచుట అని వర్ణించవచ్చు, ఎందుకంటే అది మనకు దేవుని గూర్చిన జ్ఞానమును ఇస్తుంది. కాబట్టి, మన రుచి అను ఇంద్రియము మరియు భుజించు మన అనుభవము దేవునిని గూర్చి మనకు నిజమైన జ్ఞానమును ఇస్తుంది.

మన ఇంద్రియాల ద్వారా విశేష మరియు సాధారణ ప్రత్యక్షత ద్వారా బయలుపరచబడిన దేవుని నియమములను మనము నేర్చుకోవచ్చు. మన భౌతిక ఇంద్రియముల ద్వారా మన పరిస్థితుల యొక్క అనేక వాస్తవములు, లక్ష్యములు, మరియు మాధ్యమాలను గూర్చి మనము నేర్చుకుంటాము. మరియు మన ఇంద్రియాల ద్వారా మనలను గూర్చి మనము ఎంతో నేర్చుకుంటాము. అవును, మన ఇంద్రియాలను సరిగా ఉపయోగించునట్లు మనము జాగ్రత్తపడాలి. మరియు మన ఇంద్రియాల ద్వారా సంపాదించు జ్ఞానమును నిర్ధారించుటకు మనము లేఖనములను మరియు ఇతర ప్రావీణ్యతలను ఉపయోగించాలి. అయితే మన ఇంద్రియములు సాధారణంగా ఆధారయోగ్యమైన, దేవుడు-ఇచ్చిన పరికరమైయున్నవి అని, మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాటి ద్వారా మనము సంపాదించు జ్ఞానము క్రైస్తవ నీతిశాస్త్రమునకు కీలకమైయున్నది అని మనము గుర్తించాలి.

మన అనుభవములో ప్రాముఖ్యమైన భాగముగా లోకముతో భౌతిక సంకర్షణను మనము పరిగణించాము కాబట్టి, మన మానసిక అనుభవాలను గూర్చి, అనగా మన మనస్సులలో చోటుచేసుకొను అనుభవాలను గూర్చి మాట్లాడుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## మానసిక

మన ఇంద్రియములు మనకు సమాచారము ఇస్తాయి, అయితే ఆ సమాచారము మన అంతరంగ ఆలోచన ప్రక్రియలోనికి ప్రవేశించు వరకు, మన అనుభవాలు జ్ఞానమునకు దారితీయలేవు. ఇప్పుడు, చరిత్రయందంతటా ఇంద్రియా జ్ఞానము మరియు మానసిక భావనల మధ్య ఉన్న అనుబంధమును అనేక విధములుగా అర్థము చేసుకున్నారు అని ఆరంభములోనే మనము గుర్తించాలి. అయితే మన ఉద్దేశ్యముల కొరకు, ఈ అనుబంధమును మనము చాలా సులువైన రీతిలో ఉదాహరిద్దాము.

ఒక ఆవును చూసిన అనుభవమును పరిగణించండి. నేను ఆవును చూసినప్పుడు, నా కన్ను దాని చిత్రమును నా మెదడులోనికి పంపుతుంది. ఇది కనుచూపు అను భౌతిక ఇంద్రియా అనుభవము అయ్యున్నది. అయితే ఆ జంతువు ఆవు అయ్యున్నది అని తెలుసుకొను అనుభవము మానసికమైనది. ఆ చిత్రము ఆవుది అని నా కన్నులు నా మనస్సుకు చెప్పవు. భిన్నముగా, నా మనస్సు ఆవు యొక్క చిత్రమును అనువదిస్తుంది. నా మనస్సు ఆవు యొక్క చిత్రమును అనుభవించినప్పుడు మాత్రమే, నా కనుచూపు జ్ఞానమును కలిగిస్తుంది.

అదే విధముగా, మన మానసిక అనుభవములన్నీ జ్ఞానమును సంపాదించుటకు చాలా కీలకమైనవి. ఆత్మ-పరిశీలన, ఆత్మశోధనం, భావోద్వేగాలు, జ్ఞాపకములు, ఊహలు, భవిష్యత్ కొరకు ప్రణాలికలు సమస్యలతో పోరాడుట, దేవుని గూర్చిన జ్ఞానము, పాపమును గూర్చి నిర్ధారణ — ఇవన్నీ మనము అనుభవించు అంతర్గత విషయములైయున్నవి.

ఇప్పుడు, మన భౌతిక అనుభవము వలెనే, మన మానసిక అనుభవము కూడా పాపము ద్వారా ప్రభావితము చేయబడింది. కొన్నిసార్లు మన ఆలోచనలో మనము పొరపాట్లు చేస్తుంటాము, లేక అసలు జరగని విషయములు అనుభవించినట్లు నమ్ముతుంటాము. కాబట్టి, మన అనుభవములను మరియు ఇతర ప్రావీణ్యతలను లేఖనముతో నిర్ధారించుకొనుటకు మనము జాగ్రత్తపడాలి. అయితే మనకు నిజమైన జ్ఞానమును బోధించుటకు పరిశుద్ధాత్మ మన మానసిన అనుభవాలను ఉపయోగిస్తాడు అని మనము గుర్తించాలి.

మన మానసిక అనుభవాలను గూర్చి ఈ విధంగా ఆలోచించినప్పుడు, జ్ఞానమును సంపాదించు ప్రక్రియ అంతటిని మన మానసిక అనుభవము యొక్క దృష్టికోణములో నుండి సమీక్షించవచ్చు. మన

జ్ఞానము పుస్తకములను చదువుట వలన వచ్చినదైనా లేక సన్నివేశములను గమనించుట ద్వారా వచ్చినదైనా, తుదకు మన మనస్సులలోనే నిలిచియుంటుంది. ఈ కారణము చేత, జ్ఞానమును సంపాదించుటకు మరియు ఉపయోగించుటకు మానసిక అనుభవము చాలా కీలకమైయున్నది.

అనుభవమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, జ్ఞానమును సంపాదించుటకు మనము ఉపయోగించు రెండవ అస్తిత్వ ప్రావీణ్యతను చూచుటకు సిద్ధముగా ఉన్నాము, అది ఊహ. ఊహ అనుదానిలో అబద్ధములు లేక మోసము ఉన్నది అన్నట్లు భావించి చాలాసార్లు, జ్ఞానమును సంపాదించుటకు అది సరికాని మార్గముగా పరిగణించబడుతుంది. కాని మనము చూడబోవుచున్నట్లు, బైబిలులో ఊహకు అనేక భావార్థక ఉపయోగాలు ఉన్నాయి.

## ఊహ

ఈ పాఠములో, మన అనుభవమునకు మించిన విషయముల యొక్క మానసిక చిత్రములను రూపొందించుటకు మనము కలిగియున్న సామర్థ్యముగా ఊహను మనము చూద్దాము. మొదటిసారి చూస్తే, ఊహ అనునది నైతికమైన జ్ఞానమును సంపాదించుటకు మార్గముగా ఉన్నది అని ఆలోచన చేయుట వింతగా అనిపిస్తుంది. అయితే మనము చూడబోవుచున్నట్లు, దేవుని గూర్చి, లోకమును గూర్చి మరియు స్వయంగా మనలను గూర్చి నేర్చుకొనుటకు మరియు ఆలోచన చేయుటకు మన ఊహాత్మక సామర్థ్యములు చాలా కీలకమైయున్నవి.

ఊహ అను అంశమును మనము మూడు విధానములలో విశదీకరిద్దాము. మొదటిగా, ఊహ ఒక సృజనాత్మక రూపము అని మనము మాట్లాడదాము. రెండవదిగా, పలు కాలములలో ఉనికిలో ఉండిన విషయములను గూర్చి ఆలోచించుటకు ఊహ మనకు సహాయము చేయు విధానములను పరిగణిద్దాము. మరియు మూడవదిగా, భౌతికముగా మనకు దూరముగా ఉన్న వస్తువులను గూర్చి ఆలోచన చేయుటకు ఊహ మనకు ఎలా అవకాశమునిస్తుందో చూద్దాము. ఊహ అనునది ఒక సృజనాత్మక రూపము అయ్యున్నది అను ఆలోచనతో ఆరంభిద్దాము.

### సృజనాత్మకత

చిత్రములు గీయునప్పుడు కళాకారులు అనుసరించు దశలను పరిగణించుట ఊహను సృజనాత్మకతగా ఆలోచన చేయు ఒక సాధారణమైన మార్గము అయ్యున్నది. పూర్తిచేయబడిన తరువాత చిత్రములు ఏ విధంగా ఉంటాయి అను మానసిక రూపములను రూపొందించుకొనుట ద్వారా చిత్రములను ఊహించుకొంటు వారు సాధారణంగా ఆరంభిస్తారు. వారు గీయుట ఆరంభించినప్పుడు, వారు బ్రష్షుతో వేసే ప్రతి గీత యొక్క పరిణామమును ఊహించుకుంటారు. ఆ గీత వారి మనస్సులో ఉన్న ఆలోచనతో పొంతన

కలిగియుంటే, వారు సంతోషిస్తారు. కాని అది వారి మనస్సులో ఉన్న చిత్రముతో పొంతన లేకుండా ఉంటే, వారు గీసినదానిలో వారు మార్పుచేర్పులు చేస్తారు. ఈ ఊహించుట మరియు బొమ్మ గీయుట అను ప్రక్రియ ఆ పని ముగిసేంత వరకు కొనసాగుతుంది.

ఇదే విధముగా, మనము చేయు లేక సృజించు ప్రతిదానిలో ఊహ అనునది ఉంటుంది. వంట ఏమి చేయాలి, లేక ఒక సంభాషణలో ఏమి మాట్లాడాలి అనునటువంటి సులువైన సృజనాత్మక పనుల కొరకు అనుదినము మనము ఊహను ఉపయోగిస్తాము. మరియు మన ఊహలను అనేక ఇతర సృజనాత్మకమైన మార్గములలో కూడా మనము ఉపయోగిస్తాము. వైజ్ఞానికులు సిద్ధాంతములను, మరియు ఆ సిద్ధాంతములను పరీక్షించు మార్గములను నిర్ధారించుటకు ఊహను ఉపయోగిస్తారు. ఆవిష్కర్తలు క్రొత్త టెక్నాలజీలు మరియు పరికరాలు సృజించుటకు ఊహను ఉపయోగిస్తారు. భవనములను, వంతెనలను నిర్మించు రూపురేఖను సిద్ధపరచుటకు భవననిర్మాణవేత్తలు తమ ఊహలను ఉపయోగిస్తారు. బోధకులు మరియు ప్రసంగీకులు పాఠములను, ప్రసంగములను తయారుచేయుటకు తమ ఊహలను ఉపయోగిస్తారు.

2 సమూ. 12:1-7లో ఉన్న ఈ సన్నివేశమును వినండి:

> నాతాను... వచ్చి దావీదుతో ఇట్లనెను—ఒకానొక పట్టణమందు ఇద్దరు మనుష్యులు ఉండిరి.ఒకడు ఐశ్వర్యవంతుడు ఒకడు దరిద్రుడు... ఆ దరిద్రునికి తాను కొనుక్కొనిన యొక చిన్న ఆడు గొఱ్ఱెపిల్ల తప్ప ఏమియు లేకపోయెను. వాడు దానిని పెంచు కొనుచుండగా అది వానియొద్దను వాని బిడ్డలయొద్దను ఉండి పెరిగి వాని చేతిముద్దలు తినుచు వాని గిన్నెలోనిది త్రాగుచు వాని కౌగిట పండుకొనుచు వానికి కుమార్తెవలె ఉండెను. అట్లుండగా ... ఐశ్వర్యవంతు[డు]... ఆ దరిద్రుని గొఱ్ఱెపిల్లను పట్టుకొని, తన యొద్దకు వచ్చినవానికి ఆయత్తము చేసెను. దావీదు ఈ మాట విని ఆ మనుష్యునిమీద బహుగా కోపించుకొని—యెహోవా జీవముతోడు నిశ్చయముగా ఈ కార్యము చేసినవాడు మరణపాత్రుడు. వాడు కని కరము లేక యీ కార్యము చేసెను గనుక ఆ గొఱ్ఱెపిల్లకు ప్రతిగా నాలుగు గొఱ్ఱెపిల్లల నియ్యవలెనని నాతానుతో అనెను. నాతాను దావీదును చూచి—ఆ మనుష్యుడవు నీవే [అని చెప్పెను] (2 సమూయేలు 12:1-7).

పరిశుద్ధాత్మ ప్రేరణలో, నాతాను ఒక ఊహాత్మక నైతిక పరిస్థితిని, ఒక ఊహాత్మక చట్టపరమైన కేసును సృజించాడు. ఈ ఊహాత్మక పరిస్థితిలో నుండి నైతిక నిర్ధారణకు రావాలని దావీదును కోరాడు. నాతాను దావీదును ఎదుర్కొనుట యొక్క సాఫల్యత అతని చేతులలో మరియు దావీదు యొక్క సృజనాత్మకమైన ఊహా సామర్థ్యము మీద ఆధారపడియుండినది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ బైబిలు ఉదాహరణ తెలియజేయుచున్నట్లు, ఊహ అనునది నైతికమైన పద్ధతులు మరియు సాదృశ్యములను రూపొందించుకొనుట మరియు గుర్తించుటలో సహాయము చేస్తుంది. ఉదాహరణకు, లేఖనములను మనము పరిశీలించినప్పుడు దేవుడు ఆశీర్వదించిన మరియు శపించిన అనేక వస్తువులను గూర్చి విశేషమైన ఉదాహరణలను మనము కనుగొంటాము, మరియు దేవుడు దేనిని దీవించాలి మరియు దేనిని శపించాలి అని నిర్ధారించుకొను విధానమును వివరించు కొన్ని సాధారణ నియమాలను కూడా మనము చూస్తాము. ఈ సాధారణ నియమాలు ప్రత్యేక నియమాలతో ఎలా అనుసంధానము కలిగియుంటాయో అర్థము చేసుకొనుటకు సృజనాత్మక ఊహ అనునది కొంత వరకు కావలసియుంటుంది. మనము నియమాలు మరియు ఉదాహరణల మధ్య సంబంధములను సృష్టిస్తాము, మరియు ప్రతి-ఉదాహరణలను ఊహించుకొనుట ద్వారా ఈ సంబంధములను పరీక్షిస్తాము. తరువాత మన జీవితములలో ఇవే నియమములను అనువర్తించుకొనుటకు స్థిరమైన మార్గములను ఊహించుకుంటాము.

అవును, పాపము అను భ్రష్టత్వము అన్ని విధములైన తప్పులను ఆలోచించునట్లు మనలను పురికొల్పుతుంది అని మనము జ్ఞాపకముంచుకోవాలి, కాబట్టి మన ఊహల యొక్క ఫలితములు దేవుని వాక్యముతో సమ్మతించునవిగా ఉండునట్లు చూచుకొను విధముగా మనము మన ఇతర ప్రావీణ్యతలను ఉపయోగించాలి. అయితే మనము మన ఊహను జాగ్రత్తగాను సరిగాను ఉపయోగించినప్పుడు దాని మీద మనము గొప్ప నిశ్చయతను కలిగియుండవచ్చు, ఎందుకంటే నైతిక జ్ఞానమును సమీక్షించుటకు ఆధారయోగ్యమైన పరికరముగా పరిశుద్ధాత్మ మనకు ఈ ప్రావీణ్యతను అనుగ్రహించాడు.

అయితే సృజనాత్మకత కొరకు ఊహను ఉపయోగించుటతో పాటుగా, కాలము ద్వారా మన నుండి వేరుచేయబడిన విషయములను గూర్చి — అనగా మనము ఆలోచన చేయుచున్న సమయములో ఉనికిలో లేని విషయములను గూర్చి — ఆలోచన చేయుటలో కూడా అది మనకు సహాయపడగలదు.

## కాలము

యేసును పరిగణించండి. యేసు తన పన్నెండుమంది శిష్యులకు బోధిస్తూ ఇప్పుడు భూమి మీద లేడు. ఆయన ఇప్పుడు సిలువ మీద మరణించుటలేదు, లేక మరణము నుండి తిరిగిలేచుట లేదు, లేక పరలోకమునకు ఆరోహణమగుట లేదు. కాబట్టి, యేసు పరిచర్యను అర్థము చేసుకొని దానిని మన నైతిక నిర్ణయములకు అనువర్తించుకొనుటకు, మునుపటిని ఊహించగల సామర్థ్యమును మనము ఉపయోగించాలి.

ఉదాహరణకు, మనము మంచి లక్ష్యములను, విశేషముగా ఆయన రాజ్యము యొక్క విజయము ద్వారా దేవుని మహిమపరచు లక్ష్యములను వెదకాలని బైబిలు కోరుతుంది. కాని ఈ లక్ష్యము భవిష్యత్తులో ఉన్నది. దానిని వెదకుటకు దానిని గూర్చి మనము ఊహించాలి. మరియు ఈ లక్ష్యమును చేరుకొనుటకు మనము ఉపయోగించగల ఉత్తమమైన మాధ్యమాలను కనుగొనుట కొరకు కూడా మనము మన ఊహలను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగించవలసియున్నది. క్లుప్తంగా, భవిష్యత్తును ఊహించు మన సామర్థ్యము లేకుండా, మనము దేవుని వాక్యమును మన జీవితములకు అనువర్తించలేము.

సృజనాత్మకత మరియు కాలము దృష్ట్యా ఊహను మనము చూశాము కాబట్టి, ఇప్పుడు దూరము ద్వారా మనకు దూరముగా ఉన్న విషయములను గూర్చి ఆలోచన చేయు విషయములో ఊహ మనకు సహాయము చేయు విధానమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము. విషయములు మన నుండి కాలము ద్వారా వేరుచేయబడిన విధముగానే, భౌతిక దూరము ద్వారా కూడా అవి మన నుండి వేరుచేయబడగలవు.

## దూరం

ఉదాహరణకు, అపొస్తలుడైన పౌలు రోమాకు ప్రయాణము చేయుచు మార్గమధ్యములో ఓడబద్ధలైన తరువాత చేరుకున్న మెలితే ద్వీపమును మనలో చాలా తక్కువమంది సందర్శించియుంటారు. ఆ ద్వీపమును మనము చూడలేదు అను వాస్తవము యొక్క అర్థము మనము దానిని గూర్చి ఊహించుకోలేము అని కాదు. వాస్తవానికి, అపొస్తలుల కార్యములలో పౌలు సమయములోని మెలితేను గూర్చి ఇవ్వబడిన బైబిలు కథనమును మనము చదివినప్పుడు, దానిని గూర్చి ఊహించుకొనకుండా మనము ఉండలేము.

చూడండి, ప్రజలు మరియు వస్తువులు మన నుండి చాలా దూరముగా ఉండి మన ఇంద్రియములకు అందని విధముగా ఉన్నప్పుడు, వారు మన ప్రస్తుత అనుభవములో భాగమైయుండరు. మరియు వారు మన ప్రస్తుత అనుభవములో భాగమైలేరు గనుక, వారిని గూర్చి ఆలోచన చేయుటకు మనము మన ఊహలను ఉపయోగించాలి. అవును, ఈ దూరమున ఉన్న విషయములను గూర్చి మనము పొందుకొను సమాచారం, మరియు వాటిని గూర్చిన మన ఆలోచనలు కూడా తప్పిదములతో యుండవచ్చు, కాబట్టి, దేవుని వాక్యమునకు అనుగుణంగా మన ఊహను విశ్లేషించుటలో మనకు సహాయము చేయుటకు మరియు దానిని మన ఇతర సామర్థ్యములు మరియు పరిమాణశక్తులతో సంధిచేయుటకు మనము పరిశుద్ధాత్మ మీద బలముగా ఆధారపడాలి. సరిగా ఉపయోగించినప్పుడు, మన ఊహ మన నుండి దూరముగా ఉన్న విషయములను గూర్చి ఆలోచన చేయుటలో మనకు బహుగా సహాయపడుతుంది.

అపొస్తలుడైన పౌలు చెరసాలలో ఉండిన ఒక సందర్భమును పరిగణించండి. ఫిలిప్పీ. 2:25 మరియు 4:18 ప్రకారం, పౌలు చెరసాలలో ఉన్నాడు అని మరియు అవసరతలో ఉన్నాడు అని ఫిలిప్పీ సంఘము వినినప్పుడు, అతనికి సహాయము చేయుటకు కొంత ఆర్థిక సహాయమును మరియు ఒక సేవకుని పంపారు. ఇది మంచి నైతిక ఎంపిక. అది వాస్తవములను పరిగణించి, దైవికమైన లక్ష్యమును నిర్ధారించింది, తరువాత లక్ష్యమును సాధించుటకు మార్గములను సిద్ధపరచింది.

అయితే పౌలు మరియు ఫిలిప్పీ సంఘమువారి మధ్య ఉన్న దూరమును అధిగమించుటకు ఈ ప్రక్రియ ఊహ మీద ఎంత ఎక్కువగా ఆధారపడియుండెనో గమనించండి. పౌలు ఫిలిప్పీ అనుభవములకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దగ్గరగా లేడు, కాబట్టి వారు పౌలు యొక్క పరిస్థితిలోని వాస్తవాలను అర్థము చేసుకొనుటకు ఊహను ఉపయోగించారు. తరువాత దూరమున ఉన్న చెరసాలలో పౌలు యొక్క పరిస్థితులను మార్చు లక్ష్యమును నిర్ధారించుటకు వారు తమ ఊహను ఉపయోగించారు. చివరిగా, వారి లక్ష్యమును సాధించుట కొరకు పౌలుకు మరియు వారికి మధ్య ఉన్న దూరమును తగ్గించుటలో సహాయము చేయు మాధ్యమాలను వారు ఊహించారు. ఈ ప్రక్రియలోని ప్రతి అడుగులో, వారి భౌతిక ఉనికికి దూరమున ఉన్న విషయములను గూర్చి ఆలోచన చేయుటలో ఊహ ఫిలిప్పీయులకు సహాయపడింది.

ఇప్పటికి, జ్ఞానము సంపాదించు ప్రక్రియ అనుభవము మరియు ఊహ మీద బహుగా ఆధారపడియుంటుంది అను విషయము స్పష్టమైపోవాలి. దేవుని వాక్యము, మన పరిస్థితి, లేక స్వయంగా మా యొక్క నైతిక కోణములను మనము పరిశోధించునప్పుడు, ఈ అస్తిత్వ ప్రావీణ్యతల ద్వారా మనము జ్ఞానమును సంపాదిస్తాము.

మంచిని ఎంచుకొను ప్రక్రియలో జ్ఞానమును సంపాదించుట ఒక దశ అయ్యున్నది అని ఇప్పటి వరకు మనము పరిగణించాము కాబట్టి, ఇప్పుడు జ్ఞానమును సమీక్షించుటను చూచుటకు సిద్ధముగా ఉన్నాము, ఈ దశలో మనము పొందుకొనిన సమాచారమును విశ్లేషిస్తాము.

## జ్ఞానమును సమీక్షించుట

జ్ఞానమును సమీక్షించు పనిలో మనకు సహాయము చేయు మూడు ప్రత్యేకమైన అస్తిత్వ ప్రావీణ్యతలను గూర్చి కొన్ని విధానములలో మనము మాట్లాడదాము. మొదటిగా, మనము తర్కము లేక వివేకమును గూర్చి మాట్లాడదాము, ఇది మనము కలిగియున్న అత్యంత తార్కికమైన ప్రావీణ్యత అయ్యున్నది. రెండవదిగా, మన మనస్సాక్షి, అనగా మంచి చెడ్డలను గుర్తించు మన సామర్థ్యమును చూద్దాము. మరియు మూడవదిగా, మంచి చెడ్డల యొక్క రంజక సూచికములైన మన భావోద్వేగముల మీద దృష్టిపెడదాము. మన ఆలోచనలను తార్కికమైన రీతిలో అమర్చుటలో మనకు సహాయపడు ప్రావీణ్యత అయిన తర్కముతో ఆరంభిద్దాము.

### తర్కము

విచారకరముగా, నీతిశాస్త్రములో తర్కము యొక్క భూమికను గూర్చి ఆలోచన చేయునప్పుడు క్రైస్తవులు చాలాసార్లు తీవ్రతలలోనికి వెళ్లిపోతారు. ఒక వైపున, కొన్ని వేదాంతశాస్త్ర సంప్రదాయములు మన అస్తిత్వ ప్రావీణ్యతలలో అన్నిటి కంటే ఎక్కువగా తర్కమునకు ప్రాధాన్యతను ఇస్తాయి. ఈ వేదాంతవేత్తలు

కొన్నిసార్లు మన సామర్థ్యములు మరియు పరిమాణశక్తులన్నిటి కంటే ఎక్కువగా తర్కమును నమ్మాలి అన్నట్లు "వివేకము యొక్క ప్రాధాన్యత"ను గూర్చి మాట్లాడతారు. అయితే తర్కమును సరిగా ఉపయోగించుటకుగాను, దానిని మన ఇతర ప్రావీణ్యతలతో సామరస్యముగా ఉపయోగించాలని మనము గుర్తుంచుకోవాలి. మరొక వైపున, కొన్ని సంప్రదాయములు వ్యతిరేక దిశలో ప్రయాణిస్తాయి, కొన్నిసార్లు తర్కమును విరోధిగా భావిస్తూ, మానవ వివేకమును ఉపయోగించుట పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిగత నడిపింపును నిర్లక్ష్యము చేయుట అవుతుంది అన్నట్లు భావిస్తారు. అయితే మన వివేకము దేవుని యొద్ద నుండి వస్తుంది, మరియు దానిని సరిగా ఉపయోగించుటలో పరిశుద్ధాత్మ మనకు సహాయము చేస్తాడు అనునది వాస్తవమైయున్నది. కాబట్టి, మన నిర్ణయములు-తీసుకొను ప్రక్రియలో అది ఒక ప్రాముఖ్యమైన పాత్రను పోషించవలసియున్నది.

మన ఉద్దేశ్యముల కొరకు, తర్కమును తార్కిక అనుమితులను చేయు మరియు తార్కిక స్థిరత్వమును వివేచించు సామర్థ్యముగా నిర్వచించవచ్చు. క్రైస్తవ నేపథ్యములో, సరియైన తర్కము బైబిలు ఆలోచనా క్రమమునకు అనుగుణంగా నిర్ణయములను తీసుకొనుటను మరియు పొందికయైన క్రమమైన పద్ధతులలో ఆలోచించు సామర్థ్యమైయున్నది.

తర్కము క్రైస్తవ నీతిశాస్త్ర అధ్యయనములో అనేక విభాగములలో పనిచేస్తుంది. అయితే మన పాఠములో ఈ సమయమందు, వాస్తవములను అర్థము చేసుకొనుటలో మరియు దేవుని వాక్యములో బయలుపరచబడిన నియమములతో ఈ సత్యములను పోల్చిచూచు విధముగా మనలను బలపరచుట ద్వారా మన పరిస్థితినిగూర్చి అది మనకు అవగాహనను కలిగించు విధానముపై ఎక్కువ ఆసక్తిని కలిగియున్నాము.

మనము ఇంతకు ముందే చూసినట్లు, మౌలిక స్థాయిలో, ఇంద్రియముల అనుభవము ద్వారా మనము సంపాదించు జ్ఞానమునకు కూడా కొంత వరకు తర్కము అవసరమవుతుంది. ఇంద్రియముల సమాచారము మానసికముగా ఉపయోగించబడిన ప్రతిసారి, మనము కొంత మేరకు తర్కమును ఉపయోగిస్తాము.

మన కన్ను మన మెదడుకు ఆవు యొక్క చిత్రమును పంపు విధానమును గూర్చి మరొకసారి ఆలోచించండి. మన మెదడు చిత్రమును నమోదు చేస్తుంది, కాని మన తర్కము ఆవు యొక్క చిత్రమును గుర్తిస్తుంది. చిత్రము యొక్క దృశ్య గుణములను మనము సమీక్షించి, చిత్రమును మనలో ముందే ఉన్న జ్ఞానముతో పోల్చి, ఆ చిత్రము ఆవుది అని నిర్ధారిస్తాము. ఈ మౌలిక స్థాయి జ్ఞానములో తర్కము ఇమిడియుంటుంది.

మరియు మరింత సంక్లిష్టమైన స్థాయిలో, తార్కికమైన సంబంధములను నిర్ధారించుటకు పలు వాస్తవములను ఒకదానితో ఒకటిని మరింత స్పష్టముగా పోల్చుటకు తర్కము మనకు అనుమతినిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉదాహరణకు, రెండు వాస్తవములను గూర్చి తర్కించు ఒక సులువైన ఉదాహరణను పరిగణిద్దాము. ఒక వైపున, "డేవిడ్ రోగిగా ఉన్నాడు" అను కథనము ఉన్నది. మరొక వైపున, "దేవుడు రోగులను స్వస్థపరచ సమర్థుడు" అను కథనము ఉన్నది. మొదటి కథనము డేవిడ్ యొక్క అనారోగ్యమును ప్రకటిస్తుంది, మరియు రెండవ కథనము దేవుని సామర్థ్యమును గూర్చిన వాస్తవమును ప్రకటిస్తుంది.

డేవిడ్ యొక్క అనారోగ్యము ఒక సాధారణ కోవకు చెందిన అనారోగ్యము అని తర్కము మనకు చెబుతుంది. అది ఒక సాధరణ జ్వరం కావచ్చు, లేక జలుబు కావచ్చు, లేక నెమ్ము కావచ్చు. అది ఏదైనా, దేవుడు స్వస్థపరచగల విశాలమైన అనారోగ్యముల పట్టికలో అది భాగమైయున్నది. ఇది ఆరంభ వాస్తవములో తెలియజేయని, కాని ఊహించదగిన ఒక నిర్ధారణను వెలికితీయుటకు మనకు అనుమతినిస్తుంది: దేవుడు డేవిడ్ ను స్వస్థపరచగలడు.

బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనునట్లు మనము సవాలు చేయబడినప్పుడు, మన పరిస్థితి యొక్క వాస్తవములకు అదే రకమైన తర్కమును అనువర్తించి, అవి ఒకదానితో ఒకటి ఎలా అనుసంధానము కలిగియుంటాయో నిర్ధారించాలి.

వాస్తవమును గూర్చిన కథనములను బాధ్యతను గూర్చిన కథనములతో అనుసంధానము చేయుటలో తర్కము మనకు సహాయపడుతుంది. ఈ ప్రక్రియలో మన పరిస్థితి యొక్క వాస్తవాలను మనము దేవుని నియమముల యొక్క అవసరతలతో పోల్చుతాము. 'డేవిడ్ రోగిగా ఉన్నాడు" మరియు "మనము రోగుల కొరకు ప్రార్థించాలి" అను కథనములను పరిగణించండి. "డేవిడ్ రోగిగా ఉన్నాడు" అనునది ఒక వాస్తవమును గూర్చిన కథనమైయున్నది, కాని "మనము రోగుల కొరకు ప్రార్థించాలి" అనునది బాధ్యతకు సంబంధించిన కథనమైయన్నది. దేవుడు మన నుండి ఆశించుచున్న విషయములను అది మనకు తెలియజేస్తుంది. ఈ కథనములను సమీక్షించుటకు నైతిక తర్కమును మనము ఉపయోగించినప్పుడు, మనము కొన్ని నైతిక నిర్ధారణలకు రావచ్చు: డేవిడ్ కొరకు మనము ప్రార్థించాలి.

అవును, నీతిశాస్త్రములో మనము తర్కించవలసిన అనేక ఇతర మార్గములు కూడా ఉన్నాయి. తక్కువ స్థాయి నుండి ఎక్కువ స్థాయిని గూర్చి వాదించునప్పుడు మనము తర్కమును ఉపయోగిస్తాము, దేవుడు అల్పములైన పక్షులకు ఆహారమును ఇస్తాడు, కాబట్టి మరింత విలువ ఉన్న తన ప్రజలకు నిశ్చయముగా సమకూర్చుతాడు అని బోధించినప్పుడు యేసు ఇలానే చేశాడు. షరతులతో కూడిన సన్నివేశములను గూర్చి మాట్లాడునప్పుడు కూడా మనము తర్కమును ఉపయోగిస్తాము, ఉదాహరణకు మానవుల యొక్క పాపభరితమైన క్రియలు వారి యొక్క నాశనమునకు అవసరమైన షరతులను అందుకున్నాయి కాబట్టి నోవహు దినములలో దేవుడు భూమిని జలప్రళయంలో నాశనం చేశాడు. ఈ విధంగా ఎన్నో చెప్పవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విచారకరముగా, నీతిశాస్త్రములో మనము తర్కమును ఉపయోగించకూడదు అని బైబిలు చెబుతున్నట్లు క్రైస్తవులు కొన్నిసార్లు నమ్ముతారు. మనము దేవునికి విధేయత చూపునప్పుడు మన తార్కిక సామర్థ్యములను ప్రక్కన పెట్టాలని వారు ఆలోచిస్తారు. అయితే ఇది వాస్తవము కాదు. లేఖనము ఎల్లప్పుడు తర్కమును ఉపయోగిస్తుంది, మరియు మనము కూడా అలానే చేయాలని పిలుపునిస్తుంది. అది తరచుగా తార్కికమైన నైతిక వాదనలను అందిస్తుంది. మరియు బైబిలు పొరపడలేనిది కాబట్టి, దానిలోని తర్కము మన వ్యక్తిగత నైతిక తర్కమునకు పరిపూర్ణమైన మాదిరి అయ్యున్నది.

అవును, పాపము యొక్క భ్రష్ట ప్రభావము తర్కించు మన సామర్థ్యమునకు కూడా చేరినది అని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. ఫలితంగా, పతనమైన మానవ తర్కము లేఖనములో మనము కనుగొను తర్కము అంత పరిపూర్ణమైనది ఏనాడు కాలేదు. కాబట్టి, నిశ్చయతను సంపాదించుటకు, మన నిర్థారణలను మనము మన ఇతర ప్రావీణ్యతలతో, ఇతర ప్రజలతో, ముఖ్యముగా దేవుని వాక్యముతో ఎల్లప్పుడు నిర్థారించాలి. అంతేగాక, ఈ భాగము యొక్క ఆరంభములో మనము తెలియజేసినట్లు, దేవుని సంతోషపరచు విధానములలో దీనిని సాధించుటకు పరిశుద్ధాత్మ యొక్క నిలిచియుండు సన్నిధి మరియు శక్తి మీద మనము ఆధారపడియుండాలి. ఈ విధానములలో మనము తర్కమును ఉపయోగించినప్పుడు, మనము సంపాదించిన జ్ఞానమును సమీక్షించుటకు అది ఒక సహాయకరమైన పరికరము అవుతుంది.

తర్కమును గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మన నైతిక జ్ఞానమును సమీక్షించుటకు మన మనస్సాక్షి మనలను బలపరచు విధానములను గూర్చి చర్చించుటకు మనము సిద్ధముగా ఉన్నాము. మనము సంపాదించు సమాచారమును విశ్లేషించుటలో మానవ మనస్సాక్షి మనకు ఏవిధంగా తోడ్పడగలదు.

## మనస్సాక్షి

ఈ పాఠములో మన ఉద్దేశ్యముల కొరకు, మన మనస్సాక్షిని మంచిచెడ్డలను వివేచించుటకు దేవుడు మనకిచ్చిన సామర్థ్యముగా నిర్వచిద్దాము. మన ఆలోచనలు, మాటలు మరియు క్రియలు అయితే దేవుని సంతోషపరచునవైయుంటాయి లేక దుఖపెట్టునవైయుంటాయి అను నిర్థారణ భావన ఇది. పౌలు తన మనస్సాక్షి మీద ఆధారపడిన విధానమును 2 కొరింథీ. 1:12 బయలుపరచిన విధానమును వినండి:

> మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానము ననుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటి మనియు, విశేషముగా మీయెడలను నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే (2 కొరింథీ. 1:12).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు ఆమోదించిన విధానములలో తాము ప్రవర్తించాము అని పౌలు, తిమోతిలు నిశ్చయతను పొందారు. వారి మనస్సాక్షి వారి క్రియలను ఆమోదించింది. ఈ సందర్భములో, వారి ప్రవర్తన దేవునికి ఇష్టమైనది అను నిజమైన నిశ్చయతను వారి మనస్సాక్షి వారికి ఇచ్చింది.

ఇతర సందర్భాలలో, మనము పాపము చేసినప్పుడు, మన మనస్సాక్షి మనలను దోషులనుగా ఖండించి, పశ్చాత్తాపపడునట్లు మనలను ప్రోత్సహించవచ్చు. ఉదాహరణకు, తన యొద్ద ఉన్న యోధులను రాజైన దావీదు లెక్కించినప్పుడు, అతని మనస్సాక్షి అతని క్రియలను ఖండించి, అతడు పశ్చాత్తాపపడునట్లు చేసింది. 2 సమూ. 24:10లో దీనిని గూర్చిన నివేదికను వినండి:

> జనసంఖ్య చూచినందుకై దావీదు మనస్సు కొట్టుకొనగా అతడు—నేను చేసిన పనివలన గొప్ప పాపము కట్టుకొంటిని, నేను ఎంతో అవివేకినై దాని చేసితిని; యెహోవా, కరుణయుంచి నీ దాసుడనైన నా దోషమును పరిహరింపుమని యెహోవాతో మనవి[చేసెను] (2 సమూ. 24:10).

ఇక్కడ "మనస్సాక్షి" అని అనువదించబడిన పదము *లెవ్* అయ్యున్నది, మరియు దీనికి అక్షరార్థము "హృదయము." కాని ఈ సందర్భములో "హృదయము" అను పదము మనస్సాక్షి, అనగా మంచిని చెడును వ్యత్యాసపరచు దావీదు యొక్క సామర్థ్యము అను భావనను సూచిస్తుంది.

ఈ భావనలో, మనము సంపాదించిన జ్ఞానమును సమీక్షించుటలో మరియు దానిని దేవుని వాక్య ప్రమాణము ఆధారముగా పరీక్షించుటలో మనస్సాక్షి మనకు సహాయపడుతుంది. మనము దేవుని వాక్యమునకు అనుగుణంగా పనిచేయుచున్నాము అని నమ్మినప్పుడు అది మనలను ఆమోదిస్తుంది, మరియు మనము దేవుని వాక్యమును ఉల్లంఘించుచున్నాము అని నమ్మినప్పుడు అది మనలను ఖండిస్తుంది.

ఇతర అస్తిత్వ సామర్థ్యములు మరియు పరిమాణశక్తుల వలెనే, మన మనస్సాక్షి కూడా పాపము ద్వారా భ్రష్టమైపోయింది. కాబట్టి, అది అప్పుడప్పుడు తప్పిదములను కూడా చేస్తుంది. వాస్తవానికి పాపము అయినదానిని ఆమోదించుట ద్వారా లేక వాస్తవానికి మంచిదైనదానిని ఖండించుట ద్వారా అది తప్పిదములను చేస్తుంది. రెండు సందర్భములలోను, దేవుడు మన యొద్ద నుండి ఆశించుదానిని మనము అపార్థము చేసుకుంటాము. ఉదాహరణకు, 1 కొరింథీ. 8:8-11లో పౌలు యొక్క మాటలను వినండి:

> భోజనమునుబట్టి దేవుని యెదుట మనము మెప్పుపొందము; తినకపోయినందున మనకు తక్కువలేదు, తినినందున మనకు ఎక్కువలేదు. అయినను మీకు కలిగియున్న యీ స్వాతంత్ర్యమువలన బలహీనులకు అభ్యంతరము కలుగకుండ చూచుకొనుడి. ఏలయనగా జ్ఞానముగల నీవు విగ్రహాలయమందు భోజనపంక్తిని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కూర్చుండగా ఒకడు చూచినయెడల, బలహీనమైన మన స్సాక్షిగల అతడు విగ్రహములకు బలి యియ్యబడిన పదార్థములను తినుటకు ధైర్యము తెచ్చుకొనును గదా? అందువలన ... ఆ బలహీనుడైన ఆ నీ సహోదరుడు నీ జ్ఞానమునుబట్టి నశించును (1 కొరింథీ. 8:8-11).

బలమైన, మంచి సమాచారముగల మనస్సాక్షులు కలిగియున్న విశ్వాసులకు విగ్రహములకు అర్పించబడిన ఆహారమును తినుటకు అనుమతి ఉన్నదని పౌలు బోధించాడు. అయితే వారు బలహీనమైన మనస్సాక్షులు కలిగియుండి విగ్రహములకు అర్పించిన ఆహారమును తినుట పొరపాటు అని నమ్మినప్పుడు, వారు దానిని తినుట పాపము అవుతుంది. అయితే దీనికి భిన్నముగా కూడా జరగవచ్చు. దేవుడు నిషేధించు విషయములను మన మనస్సాక్షి మంచి విషయముగా పరిగణించినప్పుడు దానిని చేయుట పాపము అవుతుంది. 1 కొరింథీ. 4:4లో పౌలు మాటలను వినండి:

> నాయందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన నీతిమంతు డనుగా ఎంచబడను, నన్ను విమర్శించువాడు ప్రభువే (1 కొరింథీ. 4:4).

తాను సరియైన పనిని చేసితినని పౌలు నమ్మాడు కాబట్టి పౌలు యొక్క మనస్సాక్షి చాలా స్పష్టముగా ఉన్నది. అయితే స్పష్టమైన లేక మంచి మనస్సాక్షి ఉంటే మాత్రమే చాలదు అని అతనికి తెలుసు, ఎందుకంటే మన మనసాక్షులు పాపములను చేయగలవు.

నిరాశ్చర్యముగా, మన మనస్సాక్షిని దేవుని వాక్యమునకు అనుగుణ్యము చేయుటకు మనము ప్రయత్నించుచుండగా మనలో కార్యములు చేయు పరిశుద్ధాత్మ శక్తి మీద ఆధారపడియుండుట పాపము యొక్క భ్రష్ట ప్రభావమునకు పరిష్కారము అయ్యున్నది. మన అస్తిత్వ ప్రావీణ్యతలను సామరస్యపరచుటలో ఆయన మనకు సహాయము చేయుచుండగా, మన మనస్సాక్షి తప్పిదములో పడిపోయినప్పుడు దానిని మనము సరిచేయవచ్చు, మరియు అది సరిగా తీర్పుతీర్చునప్పుడు దానిని మనము ఉద్ఘాటించవచ్చు.

ఇప్పటి వరకు తర్కము మరియు మనస్సాక్షిని గూర్చి మనము మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు జ్ఞానమును సమీక్షించునప్పుడు మన భావోద్వేగాలను ఉపయోగించు విధానముల మీద దృష్టిపెట్టుటకు మనము సిద్ధముగా ఉన్నాము. విచారకరముగా, బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుటలో భావోద్వేగాలకు ఎలాంటి ప్రమేయం లేదు అని చాలామంది క్రైస్తవులు నమ్ముతారు, కాని మనము చూడబోవుచున్నట్లు, భావోద్వేగాలు చాలా ప్రాముఖ్యమైన భూమికను పోషిస్తాయి అని లేఖనములు వక్కాణిస్తాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## భావోద్వేగాలు

భావోద్వేగాలు అంతరంగ భావనలైయున్నవి; అవి మన నైతిక ఇంద్రియ జ్ఞానములో ప్రభావవంతమైన కోణములు అయ్యున్నవి. బైబిలు భావోద్వేగాలను గూర్చి ఒక్కొక్కటిగా లేక గుంపుగా మాట్లాడినట్లు అనిపించదు. అయితే ప్రేమ, ద్వేషం, కోపం, భయం, ఆనందం, దుఖం, చింత, సంతృప్తి మొదలగు వ్యక్తిగత భావోద్వేగాలను గూర్చి అది చాలా విషయములను మాట్లాడుతుంది. కాబట్టి, జ్ఞానమును సమీక్షించుటకు భావోద్వేగాలను మనము ఉపయోగించు విధానములను చూచుటకు, మన చుట్టూ ఉన్న లోకమును వ్యాఖ్యానించుటలో అనేక విశేషమైన భావోద్వేగాలు ఏవిధంగా సహాయపడతాయో మనము చూద్దాము.

భావోద్వేగాలు మన జ్ఞానమును అనేక భిన్నమైన విధానములలో సమీక్షించుటకు మనలను పురికొల్పు దేవుడిచ్చిన మానవ సామర్థ్యములైయున్నవి. ఉదాహరణకు, మనము ఏవిధమైన మనస్సుతో, తార్కికమైన విశ్లేషణను చేయుటకు ముందే పరిస్థితులకు భావోద్వేగముగా స్పందిస్తుంటాము. ఈ సందర్భములలో, మన భావోద్వేగాలు వాస్తవముల పట్ల మన ఆరంభ ధోరణిని అందిస్తాయి. అవి మన పరిస్థితుల యొక్క త్వరిత సమీక్షలైయున్నవి. ఉదాహరణకు, నేను ఒక వీధిని దాటుచు నా వెనుక ఒక పెద్ద కారు హార్న్ శబ్దమును విన్నాను అనుకోండి, నా మొదటి స్పందన భావోద్వేగముతో కూడినదైయుంటుంది, అది భయము కావచ్చు లేక ఆశ్చర్యము కావచ్చు. అయితే మనస్సుతో విశ్లేషించిన తరువాత మాత్రమే, నేను అపాయములో ఉన్నాను అని తలంచి భయపడితిని అని వివరించగలను.

ఇలాంటి సందర్భములలో, భావోద్వేగాలు ఒక విధమైన ఉపచేతన రకమైన తర్కము మీద ఆధారపడియున్నాయని చెప్పవచ్చు. కారు హార్న్లు చాలాసార్లు పొంచియున్న అపాయమును గూర్చి హెచ్చరిస్తాయి అని నాకు తెలుసు. కాబట్టి, నేను ఒక హార్న్ ను వినినప్పుడు, భయము అను భావోద్వేగముతో నేను వెంటనే స్పందించవచ్చు. అయితే అట్టి త్వరిత స్పందనలో ఒక ఆలోచనతో కూడిన, తార్కికమైన ప్రక్రియను గుర్తించుట కష్టమవుతుంది. ఎటు నుండి చూసినా, క్రియాశీల, మనస్సుతో కూడిన తర్కములో పాలుపంచుకొనుటకు అది చాలా త్వరగా నాలో జరుగుతుంది.

బదులుగా, ఆ అనుభవమునకు నా భావోద్వేగము మొదటి స్పందన వలె కనిపిస్తుంది, మరియు పరిస్థితిని ఆలోచనతో పరిగణించుట తరువాత జరుగుతుంది. అనేక ఇతర నైతిక పరిస్థితులలో కూడా ఇదే వాస్తవమైయున్నది. మన భావోద్వేగాలు చాలాసార్లు వాస్తవముల యొక్క మన ఆరంభ వ్యాఖ్యానము అయ్యుంటాయి.

దానియేలు 10:8-17లో దానియేలు దేవదూతను ఎదుర్కొనిన నివేదికను వినండి:

> నేను ఒంటరినై యీ గొప్ప దర్శనమును చూచితిని; చూచినందున నాలో
> బలమేమియు లేకపోయెను, నా సొగసు వికారమాయెను, బలము నాయందు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నిలువలేదు... నాయెదుట నిలిచియున్న వానితో ఇట్లంటిని –నా యేలినవాడా, యీ దర్శనమువలన నాకు వేదన కలిగినందున నా బలము తొలగిపోయెను, నా యేలిన వాని దాసుడనైన నేను నా యేలినవానియెదుట ఏలాగున మాటలాడుదును? నా బలము తొలగిపోయెను, ఊపిరి విడువలేక యున్నానని చెప్పగా (దానియేలు 10:8-17).

ఈ పరలోక జీవిని చూసిన తరువాత దానియేలు అనుభవించిన విభ్రాంతి, భీతి మరియు పరితాపము దానియేలును భయమునకు గురిచేసింది. ఆ దర్శనమును గూర్చి తార్కికముగా ఆలోచన చేయు స్థితికి చేరుటకు ముందు అతడు తన భావోద్వేగాలను *బలముగా* అనుభవించాడు. మరియు అతని బలమైన భావోద్వేగ అనుభవము ఆ దర్శనమునకు అతడు స్పందించిన విధానమును ప్రభావితము చేసింది, మరియు దేవుని యొద్ద నుండి దేవదూత ఇచ్చిన సందేశమునకు సమర్పణ చూపునట్లు పురికొల్పింది.

లేక 2 సమూ. 12లో దావీదు రాజు నాతాను ప్రవక్తకు స్పందించిన విధానమును గూర్చి మరొకసారి ఆలోచన చెయ్యండి. దావీదు బత్షెబాతో వ్యభిచరించాడు, తరువాత ఆ వ్యభిచారమును కప్పిపుచ్చుటకు ఆమె భర్త అయిన ఊరియాను హతము చేశాడు. కాని తాను చేసిన పాపమును బట్టి అతడు అసలు దుఖించలేదు మరియు పరితాపము చెందలేదు, కాబట్టి అతడు ఏనాడు పశ్చాత్తాపపడలేదు. అతనిలో ఈ భావోద్వేగములు లేకపోవుట పాపమును గూర్చి సరియైన రీతిలో ఆలోచన చేయుటను నివారించి, దాని యొక్క తీవ్రతను చూడకుండా అతనిని గ్రుడ్డివానిగా చేసి, అతడు మారుమనస్సు పొందకపోవుటకు దారితీసింది.

దావీదు యొక్క హృదయ కాఠిన్యమునకు స్పందనగా, ఒక పేదవాని పెంపుడు గొర్రెపిల్లను దొంగిలించి దానిని తన అతిధులకు ఆహారముగా పెట్టిన ఒక ధనవంతునిని గూర్చిన ఉపమానమును దావీదుకు చెప్పుటకు దేవుడు నాతానును పంపాడు. అవును, దావీదు స్వయంగా కాపరి అయ్యున్నాడు, మరియు ఈ కథ అతనిని భావోద్వేగములతో కదిల్చివేసింది. ఈ సందర్భములో జరిగిన అన్యాయమును చూచునట్లు అతని భావోద్వేగాలు అతనిని పురికొల్పాయి, కాబట్టి దయలేని ధనవంతుని చర్యలు అతనిని ఉగ్రుని చేశాయి. తరువాత నాతాను సత్యమును బయలుపరచాడు: ఆ ఉపమానము స్వయంగా దావీదు చేసిన క్రియలకు రూపకమైయున్నది. పేదవాడైన ఊరియా నుండి బత్షెబాను దొంగిలించిన ఆ ధనవంతుడు దావీదే. తాను చేసిన క్రియలను గూర్చిన వాస్తవములు దావీదుకు చాలా కాలముగా తెలుసు. ఈ వాస్తవములను దేవుని ప్రమాణముల వెలుగులో కొలచుటకు తన భావోద్వేగాలను ఉపయోగించినప్పుడు మాత్రమే అతడు తన పాపమును స్పష్టముగా చూడగలిగాడు.

దేవుని వాక్యము మన ఆధునిక జీవితములకు ఏ విధంగా అనువర్తించబడుతుందో నిర్ధారించుటకు మన భావోద్వేగములు చాలా సహాయకరముగా ఉంటాయి. దయా భావనలు అవసరతతో ఉన్న ఇతరులకు సహాయము చేయు ప్రాముఖ్యతను చూచుటలో మనకు సహాయము చేస్తాయి. కోపము రేపబడుట

న్యాయమును వెదకుట యొక్క విలువను మనకు జ్ఞాపకము చేస్తుంది. ఆనంద అనుభవములు కష్ట సమయముల మధ్య కూడా దేవుని మంచితనమును ఉద్ఘాటించునట్లు, చూచునట్లు మనలను బలపరుస్తాయి. భయము పాపమును నివారించు మార్గములను వెదకుటకు కారణమవుతుంది. దోష భావనలు మనము పాపములో పడిపోయిన కాలములను గూర్చి మనలను హెచ్చరిస్తాయి. ప్రేమ భావనలు ఎలా సమాకుర్చాలో, భద్రపరచాలో, ఉపదేశించాలో, మరియు కనికరమును చూపాలో మనకు బోధించగలవు.

అవును, మన మిగిలిన అస్తిత్వ ప్రావీణ్యతల వలెనే, మన భావోద్వేగాలు కూడా పాపము ద్వారా కలుషితమైయ్యాయి కాబట్టి పొరపడే అవకాశం కలిగియున్నాయి. ఇందువలనే ఎలాంటి విశ్లేషణ లేకుండా తమ భావోద్వేగములను గ్రుడ్డిగా అనుసరించు విషయములో మనము ప్రజలను హెచ్చరించాలి. మనకు కలుగు ప్రతి భావన నీతిగలదికాదు, లేక ఖచ్చితమైనది కాదు. మన భావోద్వేగాలు మన పాపములు మరియు అపార్థములతో సహా మన హృదయముల పరిమాణము అంతటిని బయలుపరుస్తాయి. కాబట్టి, వాటిని ఎల్లప్పుడు పరిశుద్ధాత్మ ప్రేరణకు మరియు దేవుని వాక్య నడిపింపుకు సమర్పించుకొని, దేవుడు మనకు అనుగ్రహించిన ఇతర సామర్థ్యములు మరియు పరిమాణశక్తులతో వాటిని పొందికగలవిగా చేయునట్లు జాగ్రత్తపడాలి.

సారాంశములో, వాస్తవములు ఒకదానితో ఒకటి ఏవిధముగా అనుబంధపరచుకుంటాయి అని, లేక దేవుని ఎదుట మనము కలిగియున్న బాధ్యతతో ఎలా అనుబంధపరచకుంటాయి అని ఆలోచించిన ప్రతిసారి, మనము సంపాదించిన జ్ఞానమును సమీక్షించుచున్నాము. ఈ సమీక్షలలో తర్కము, మనస్సాక్షి, మరియు భావోద్వేగాలు దేవునికి ఇష్టమైన నిర్ధారణలకు చేరుకొనుటలో సహాయము చేయు విలువైన పరికరములైయున్నవి.

మంచిని ఎంచుకొనుటను గూర్చి ఇప్పటి వరకు మనము చేసిన పరిశోధనలో, మన పరిస్థితిని గూర్చి జ్ఞానమును సంపాదించునప్పుడు ఆధారపడు కొన్ని అస్తిత్వ ప్రావీణ్యతలను, అలాగే ఈ జ్ఞానమును సమీక్షించునప్పుడు మనము ఆధారపడు ముఖ్య ప్రావీణ్యతలను చూశాము. ఇప్పుడు మంచిని ఎంచుకొను ప్రక్రియలోని మూడవ దశను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: జ్ఞానమును అనువర్తించుట. మన పాఠములోని ఈ భాగములో, నిర్ణయించుకొను కార్యముతో సూటైన సంబంధముగల సామర్థ్యములు మరియు పరిమాణశక్తుల మీద దృష్టిపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# జ్ఞానమును అనువర్తించుట

మనలను మనము, మన పరిస్థితిని, మరియు దేవుని వాక్యమును ఒకసారి సరిగా అర్థము చేసుకున్న తరువాత, తుదకు మనము నైతికమైన నిర్ణయమును తీసుకొను పరిస్థితిలో ఉంటాము. మనము ఏమి చేయవలసియున్నదో కనుగొనుట మాత్రమే సరిపోదు. దానిని చేయుటకు మనము నిర్ణయించుకోవాలి. సరియైన పనిని చేయుటకు మనము ఉద్దేశపూర్వక నిర్ణయమును తీసుకోవాలి, మరియు ఆ నిర్ణయమును ఆచరించాలి. మరియు ఇక్కడ జ్ఞానమును అనువర్తించుటను గూర్చి మాట్లాడునప్పుడు మన మనస్సులో ఇదే ఉన్నది. క్రియారూపముదాల్చు నిర్ణయములను గూర్చి మనము మాట్లాడుచున్నాము.

జ్ఞానమును అనువర్తించుటను గూర్చిన మన సంభాషణ రెండు ప్రావీణ్యతల మీద దృష్టిపెడుతుంది. మొదటిగా, మరి సాధారణ ప్రావీణ్యత అయిన హృదయమును గూర్చి మాట్లాడదాము. రెండవదిగా, మరి విశేష ప్రావీణ్యత అయిన చిత్తమును గూర్చి మాట్లాడదాము. ఈ రెంటిలో మరి సాధారణమైనదైన హృదయముతో ఆరంభిద్దాము.

## హృదయము

మునుపటి పాఠములలో ఒకదానిలో మనము చూసినట్లు, మన హృదయము మన సర్వస్వమునకు కేంద్రమైయున్నది. అది మన అంతరంగ పురుషుని యొక్క లోతు మరియు మన హేతువులకు గద్దె అయ్యున్నది — మన అంతర్గత నిర్ణయాలన్నిటి సమ్మేళనమైయున్నది. బైబిలు పదజాలములో, "హృదయము," "మనస్సు" "తలంపులు," "ఆత్మ" మరియు "ప్రాణము" అను పదముల మధ్య ఎంతో అతివ్యాప్తి ఉన్నది.

ఈ పాఠములో మన ఉద్దేశ్యముల కొరకు, నిర్ణయములు-తీసుకొను ప్రక్రియలో మన హృదయము యొక్క పని మీద దృష్టిపెట్టగోరుచున్నాము. కాబట్టి, హృదయము నైతిక జ్ఞానము మరియు నైతిక చిత్తమునకు గద్దె అయ్యున్నది అని మనము నిర్వచిద్దాము. ఇది మనకు ఏమి తెలుసు మరియు మన జ్ఞానముతో మనము ఏమి చేయుచున్నాము అను విషయముల దృష్టికోణములో పరిగణించబడు మన సంపూర్ణ అంతరంగ వ్యక్తిత్వమైయున్నది.

నైతిక నిర్ణయములను తీసుకొనునప్పుడు అది పని చేయు విధానమును చూచుటకుగాను హృదయము యొక్క రెండు కోణములను మనము చూద్దాము. మొదటిగా, మన హృదయపూర్వక కట్టుబాట్లను, మన మౌలిక రాజభక్తిని చూద్దాము. రెండవదిగా, మన హృదయ వాంఛలను, అనగా నిర్ణయము తీసుకొనునప్పుడు మనకు కావలసిన విషయములను విశదీకరిద్దాము. మన హృదయముల యొక్క కట్టుబాట్లను చూస్తూ ఆరంభిద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కట్టుబాట్లు

జీవితములో మనకు ఎన్నో కట్టుబాట్లు ఉన్నాయి. మన కుటుంబములు, స్నేహితులు, సహచరులు, మరియు తోటి క్రైస్తవులు వంటి అనేకమందికి మనము కట్టుబడియున్నాము. సంఘములు, విద్యాలయాలు, కంపెనీలు, ప్రభుత్వాలు, మరియు ఆటల జట్లు వంటి కొన్ని సంస్థలకు కూడా కట్టుబడియున్నాము. మంచితనము, నిజాయితీ, సత్యము, సౌందర్యము మరియు జ్ఞానము వంటి నియమాలకు మనము కట్టుబడియున్నాము. కొన్ని ప్రవర్తనా పద్ధతులు, మరియు అన్ని రకముల విషయములలో ఎంపికలు వంటి కొన్ని జీవనశైలులకు మనము కట్టుబడియున్నాము. ఇది ఎంత వింతగా అనిపించినప్పటికీ, మనము పతనమైన మానవులము గనుక, పాపమునకు కూడా మనము కట్టుబడియున్న భావన కలుగుతుంది.

ఇప్పుడు, అవును, మనము ఈ విషయములన్నిటికి ఒకే పరిమాణములో కట్టుబడిలేము. మరియు క్రైస్తవుని విషయములో, ఒక కట్టుబాటు లేక సమర్పణ అన్నిటి కంటే ప్రాముఖ్యమైనదైయున్నది — దేవుని యెడల మనము కలిగియున్న సమర్పణ. ఈ సమర్పణ మన జీవితమంతటి యొక్క ప్రాధమిక దిశను శాసించాలి, మరియు మన మిగిలిన కట్టుబాట్లన్నీ ఈ ప్రాముఖ్యమైనదానిని సేవించాలి. 1 రాజులు 8:61లో సొలొమోను ఇలా ప్రకటిస్తున్నాడు:

> కాబట్టి ఆయన నియమించిన కట్టడలను అనుసరించి నడుచు కొనుటకును, ఈ దినమందున్నట్లు ఆయన చేసిన నిర్ణయములను చేకొనుటను, మీ హృదయము మీ దేవుడైన యెహోవా విషయమై సర్వసిద్ధముగా నుండునుగాక (1 రాజులు 8:61).

మరియు 2 దిన. 16:9లో ప్రవక్తయైన హనానీ బోధించినట్లు:

> తనయెడల యథార్థహృదయముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది; యీ విషయమందు నీవు మతి తప్పి ప్రవర్తించితివి గనుక ఇది మొదలుకొని నీకు యుద్ధములే కలుగును (2 దిన. 16:9).

నీతిశాస్త్రములో కట్టుబాట్లు చాలా ప్రాముఖ్యమైయున్నవి ఎందుకంటే, అవి మన నిర్ణయాలను శాసించు ఒక భావనయైయున్నవి. మరింత ఖచ్చితముగా ఉండుటకు, మనము ఎంపిక చేసుకొను సమయములో మనము ఎక్కువగా అనుభవించు కట్టుబాట్ల ఆధారంగా మనము వాటిని ఎంపిక చేసుకుంటాము. మన నీతిగల కట్టుబాట్లు బలమైనవిగా ఉన్నప్పుడు, దేవుని యెడల మనము కలిగియున్న హృదయపూర్వక స్వామిభక్తి ఆధారంగా మనము క్రియలను చేస్తాము, మరియు మన ప్రవర్తన మంచిగా ఉండునట్లు ఆయన తీర్పుతీర్చుతాడు. అయితే మన పాపపు కట్టుబాట్లకు మనము లొంగిపోయినప్పుడు, మన ప్రవర్తన చెడ్డదైయున్నది అని దేవుడు తీర్పుతీర్చుతాడు. లూకా 6:45లో యేసు సెలవిచ్చినట్లు:

> సజ్జనుడు, తన హృదయమను మంచి ధననిధిలోనుండి సద్విషయములను బయటికి తెచ్చును; దుర్జనుడు చెడ్డ ధననిధిలోనుండి దుర్విషయములను బయటికి తెచ్చును. హృదయము నిండియుండు దానినిబట్టి యొకని నోరు మాటలాడును (లూకా 6:45).

ఇక్కడ, యేసు మన కట్టుబాట్లను మన హృదయములలో భద్రపరచబడియున్నవిగా వ్యక్తపరుస్తాడు. మరియు మన కట్టుబాట్లు ఎల్లప్పుడు మన క్రియలలో వాటిని అవి వ్యక్తపరచుకుంటాయి. కాబట్టి, సత్క్రియలలో దేవుని యెడల మన సమర్పణను వ్యక్తపరుస్తాము, మరియు పాపము చేయుటలో చెడు క్రియల యెడల మన సమర్పణను వ్యక్తపరుస్తాము.

పాపము మనలో ఇప్పటికీ నివసిస్తుంది కాబట్టి, ప్రతి క్రైస్తవుడు మిశ్రమ కట్టుబాట్లను కలిగియుంటాడు. మన కట్టుబాట్లలో కొన్ని మంచివి, మరియు దేవుని యెడల మనము కలిగియున్న సమర్పణలో భాగమైయుంటాయి, కాని కొన్ని కట్టుబాట్లు చెడ్డవి, మరియు మన హృదయములో ఉన్న పాపము ఫలితంగా కలుగుతాయి. కాబట్టి, బైబిలానుసారమైన నిర్ణయములను తీసుకొను ప్రక్రియలో మనము కొనసాగుచుండగా, మన కట్టుబాట్లను గూర్చిన అవగాహనను కలిగియుండాలి. మన కట్టుబాట్లన్నిటిని దేవుని స్వభావమునకు అనుగుణ్యము చేయుటకు పరిశుద్ధాత్మ మనలో కార్యము చేయుచుండగా, ఆయన వాక్యమును గూర్చిన అవగాహన ద్వారా, మరియు మన ఇతర ప్రావీణ్యతల ద్వారా ఆయనకు సమర్పించుకుంటాము. మరియు పాపములో నుండి వెలువడు కట్టుబాట్లన్నిటిని తిరస్కరించి, మారుటకు ప్రయత్నించాలి.

మన కట్టుబాట్లు మరియు రాజభక్తిని గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మన ఆశలను గూర్చి ఆలోచించుటకు మనము సిద్ధముగా ఉన్నాము. మన కోరికలు మరియు తాపత్రయములు మన నైతిక ఎంపికలను ఏవిధంగా ప్రభావితము చేస్తాయి?

## కోరికలు

క్రైస్తవులు మిశ్రమ కట్టుబాట్లను కలిగియన్న విధముగానే, మన హృదయములలో మంచి మరియు చెడు కోరికలను కలిగియుంటాము అని లేఖనము సూచిస్తుంది. దేవుడు ఆమోదించు విషయముల మీద మన మనస్సులను మనము నిలిపినప్పుడు, మన కోరికలు మంచివిగా ఉంటాయి. కాని ఆయన ఖండించు విషయముల మీద మన హృదయములను ఉంచినప్పుడు, మన కోరికలు చెడ్డవి అవుతాయి. ఉదాహరణకు, 2 తిమోతి 2:20-22లో, పౌలు ఈ ఉపదేశమును ఇచ్చాడు:

> గొప్పయింటిలో వెండి పాత్రలును బంగారు పాత్రలును మాత్రమే గాక కఱ్ఱవియు మంటివియు కూడ ఉండును. వాటిలో కొన్ని ఘనతకును కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్ర పరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై

> ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును. నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితోకూడ నీతిని విశ్వాసమును ప్రేమను సమాధానమును వెంటాడుము (2 తిమోతి 2:20-22).

మన చెడు కోరికలను, అనగా మనలో నివసించు పాపమును పురికొల్పు తాపత్రయములను తొలగించుకొనుట ద్వారా మన హృదయములను శుద్ధిచేసుకోవాలని పౌలు బోధించాడు. మన హృదయములలోని చెడు కోరికలను శుద్ధిచేసికొనుచుండగా, ప్రభువును సంతోషపరచు కోరికలు మాత్రమే మనలో మిగిలియుంటాయి.

మన హృదయములను శుద్ధిచేయుట సులువైన పని కాదు; పాపము బలమైన పోరాటమును చేస్తుంది. వాస్తవానికి, ఈ పోరాటము ఎంత కష్టమైనది అంటే, దీనిని మన సొంత శక్తితో గెలవలేము. పరిశుద్ధాత్మ శక్తి మీద ఆధారపడుట ద్వారా మాత్రమే ఈ పోరాటములో గెలుచుటకు మనము నిరీక్షించగలము. అయితే మనము అపరిపూర్ణమైన ప్రజలము కాబట్టి, మనము చేయవలసిన విధముగా ఆత్మ మీద ఆధారపడు విషయములో కూడా విఫలమవుతాము. మరియు గలతీ. 5:17లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షిం చును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు (గలతీ. 5:17).

రోమా. 7:15-18లో అతడు ఈ మాటలను వ్రాశాడు:

> ఏలయనగా ... నేను చేయ నిచ్ఛయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను... కావున ఇకను దానిచేయు నది నాయందు నివసించు పాపమే గాని నేను కాదు... మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు (రోమా. 7:15-18).

ఈ వచనములలో పౌలు మనలోని మంచి మరియు చెడు కోరికల మధ్య వ్యత్యాసము చూపాడు. ఒక వైపున, మనకు ఆత్మీయ కోరికలు ఉన్నాయి, అనగా పరిశుద్ధాత్మ మనకు అనుగ్రహించు మరియు దేవుని సంతోషపరచు కోరికలు. మరొక వైపున, మన పతనమైన, పాపపు స్వభావములో నుండి కలుగు పాపపు కోరికలు ఉన్నాయి. మరియు మనము ఒక నిర్ణయమును తీసుకొనుటకు ప్రయత్నించిన ప్రతిసారి ఈ రెండు కోరికలు ఆధిపత్యము కొరకు పోరాడతాయి. మన పాపపు కోరికలకు మనము లొంగిపోయినప్పుడు, మన

ఎంపికలు చెడ్డవైయుంటాయి. అయితే ఆ పాపపు కోరికలను మనము ఎదురించి మన ఆత్మీయ కోరికలకు అనుగుణంగా నడుచుకున్నప్పుడు, మన ఎంపికలు మంచివి అవుతాయి. మరొక వికల్పము లేనే లేదు. కేవలం రెండు రకముల నిర్ణయములు మాత్రమే ఉన్నాయి: మంచి మరియు చెడ్డ నిర్ణయములు. ప్రతి మంచి నిర్ణయము పరిశుద్ధాత్మ ద్వారా కలుగు కోరికల ఆధారంగా తీసుకోబడుతుంది, మరియు ప్రతి చెడ్డ నిర్ణయము పాపపు కోరికల ఆధారముగా తీసుకోబడుతుంది.

క్రైస్తవ జీవితములో మన అతి గొప్ప కోరిక ఎల్లప్పుడు దేవుని సంతోషపరచుట, ఆయన చిత్తమును జరిగించుట అయ్యుండాలి. మనము పాపము చేయుటను కోరతాము అను వాస్తవమును మనము ద్వేషిస్తాము. మన సంపూర్ణ జీవితముల దృష్ట్యా పరిశీలన చేసినప్పుడు, మన పాపపు ఎంపికలు మన కోరికలకు విరుద్ధముగా ఉంటాయి. మనకు పాపము చేయాలనే కోరిక లేనప్పుడు కూడా పాపమును ఎంపిక చేసుకుంటాము.

మనము నిర్ణయము తీసుకొనిన క్షణము నుండి పరిగణిస్తే, మన ఎంపికలు మన కోరికలకు ఎన్నడు విరుద్ధముగా ఉండవు. ఈ దృష్టికోణములో నుండి, మనము నిర్ణయము తీసుకొనిన క్షణమున మనము ఎక్కువగా కోరుదానిని ఎల్లప్పుడు ఎంపిక చేసుకుంటాము. మరొక మాటలో, మనకు పాపము చేయాలనే కోరిక ఉంటుంది కాబట్టి పాపమును ఎంచుకుంటాము. యాకోబు 1:14-15లో ఈ విధంగా చదువుతాము:

> ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును (యాకోబు 1:14-15).

మన కట్టుబాట్లు మరియు కోరికల దృష్టా మన హృదయములను గూర్చి ఆలోచన చేసినప్పుడు, నైతికమైన నిర్ణయములను తీసుకొనుటకు హృదయము చాలా ప్రాముఖ్యమైనదిగా ఉన్నదని చూచుట చాలా సులువైన పనే. దేవుని వాక్యమును మన జీవితములకు సరియైన రీతిలో అనువర్తించు నిర్ణయములను తీసుకొనుటకుగాను కొన్నిసార్లు మనము మన మంచి కట్టుబాట్లను మరియు కోరికలను అనుసరిస్తాము. మరికొన్నిసార్లు, దేవుని వాక్యమునకు అనుగుణంగా జీవించుటకు నిరాకరించి మన దుష్ట కట్టుబాట్లను మరియు కోరికలను అనుసరిస్తాము. ఈ రెండు సందర్భములలోను, ఈ ఎంపికలు మన హృదయములలో నుండి తలెత్తుతాయి.

జ్ఞానమును అనువర్తించునప్పుడు ఎక్కువ సాధారణముగా ఉపయోగించు ప్రావీణ్యతగా మన హృదయమును గూర్చి మాట్లాడాము కాబట్టి, నైతికమైన ఎంపికలను చేయుటకు మరింత సంకుచితమైన, ప్రత్యేకమైన అస్తిత్వ ప్రావీణ్యత అయిన చిత్తమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## చిత్తము

మన చిత్తము నిర్ణయములను తీసుకొనుటకు మనము కలిగియున్న సామర్థ్యము అయ్యున్నది. అది ఎంపికలను చేయుటకు మన స్వేచ్ఛ, మన సామర్థ్యము అయ్యున్నది. కాబట్టి, మనము ఒక ఎంపికను చేసిన లేక నిర్ణయమును తీసుకొనిన ప్రతిసారి, మన చిత్తమును ఉపయోగించుచున్నాము.

మన అస్తిత్వ ప్రావీణ్యతలన్నిటి వలెనే, మన చిత్తము కూడా మన సంపూర్ణ వ్యక్తిత్వమును గూర్చిన ఒక దృష్టికోణము అయ్యున్నది. కాబట్టి, అది మన ఇతర పరిమాణశక్తులు మరియు సామర్థ్యములతో ఉద్రిక్తతలో ఉన్నదని ఆలోచించే పొరపాటును మనము చేయకూడదు. బదులుగా, మన చిత్తమును గూర్చి మాట్లాడుట అనగా మన నిర్ణయములు-తీసుకొను ప్రక్రియ అంతటిని మనము తీసుకొను నిర్ణయముల దృష్ట్యా, ముఖ్యముగా మన తుది ఫలితము దృష్ట్యా చూచుట అయ్యున్నది.

అవును, సరియైన నిర్ణయమును తీసుకొనుట చాలాసార్లు కష్టమైన పని అవుతుంది ఎందుకంటే, మన చిత్తము మన పతనమైన స్వభావము ద్వారా ప్రభావితము చేయబడుతుంది. ఒక క్రైస్తవునికి, దేవుని సంతోషపరచు నిర్ణయములను తీసుకొనుటలో పరిశుద్ధాత్మ బలపరచుచున్నప్పటికీ, మనలో నివసించు ఆ పాపము మనము పాపపు నిర్ణయములను తీసుకొనునట్లు పురికొల్పు సాధ్యత ఎల్లప్పుడు ఉంటుంది.

ఇప్పుడు, మన చిత్తము అయితే ప్రత్యక్షముగాను లేకపోతే పరోక్షముగాను ఉంటుంది అని గుర్తించుట చాలా ప్రాముఖ్యమైయున్నది. అనగా, కొన్నిసార్లు మనము ఒక అలవాటు ద్వారా బలవంతము చేయబడి పరోక్ష, తెలియని స్థితిలో నిర్ణయములను తీసుకుంటాము. కాని మరికొన్నిసార్లు, మనము ఎదుర్కొను నైతికప్రశ్నలకు క్రియాశీల విశ్లేషణ మరియు ఉద్దేశపూర్వక నిర్ణయములు అవసరమవుతాయి.

ఉదాహరణకు, ఒక విలువైన బంగారు ఆభరణమును దొంగిలించుటకు నాకు అవకాశము దొరికినప్పుడు నా చిత్తమును నేను క్రియాశీలకముగా ఉపయోగిస్తాను. నేను ఆ ఆభరణమును చూసినప్పుడు, దానిని దొంగిలించుటకు లేక దొంగిలించకపోవుటకు ఒక క్రియాశీల, ఉద్దేశపూర్వక నిర్ణయమును నేను తీసుకోవలసియుంటుంది. వాస్తవానికి, మనము ఒక సమస్యగా పరిగణించు ప్రతి నైతిక విషయము, దానిని మనము ఒక సమస్యగా గుర్తించుచున్నాము అనే వాస్తవము కారణంగా మన చిత్తమును క్రియాశీలమైన రీతిలో ఉపయోగించునట్లు పురికొల్పుతుంది.

కాని మనము పరోక్షముగా తెలియని స్థితిలో వ్యవహరించు కొన్ని నైతిక విషయములు కూడా ఉన్నాయి, అవి మనలో నాటబడియున్న అలవాట్లు, లేక మనము పరావర్తన రీతిలో స్పందించు విషయముల వంటివి. ఉదాహరణకు, మనము తరచుగా చేయు మన పిల్లలకు క్రమశిక్షణ నేర్పుట వంటి ఎంపికలను ఎదుర్కొనునప్పుడు మనము ఎక్కువశాతం పరోక్షముగానే వ్యవహరిస్తాము. ఇప్పుడు, ఒక సమయములో, కొట్టుట, లేక వారి ధన్యతలను తొలగించుట, లేక అదనపు పనులు చెప్పుట వంటి తమ పిల్లలకు ఇచ్చు శిక్షా రకములను నిర్ధారించుటకు కొందరు తల్లిదండ్రులు తమ చిత్తమును ప్రత్యక్షముగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగిస్తారు. కాని క్రమశిక్షణను అమలుచేయు సమయము వచ్చినప్పుడు, మన ఎదుట ఉన్న పలు వికల్పముల యొక్క నైతికతను గూర్చి మనము ఎక్కువగా ఆలోచన చేయము. చాలాసార్లు, మన అలవాట్ల పద్ధతిని మనము అనుసరిస్తాము.

లేక పరావర్తనముగా స్పందించునప్పుడు పరోక్షమైన, తెలియని విధానములో కార్యములు చేయుచుంటాము. ఇక్కడ మనము ఉద్దేశించని లేక మన మీద బలవంతము చేయబడినవి అని మనము భావించు నిర్ణయములను గూర్చి నేను మాట్లాడుతున్నాను. ఉదాహరణకు, నేను ఒక పక్షిని చూసినప్పుడు, దానిని దేవుడు సృజించాడు అని నమ్ముతాను. దీనిని గూర్చి నేను మనస్సుపెట్టి ఆలోచించవలసిన పనిలేదు, మరియు ఇట్టి రకముల విషయములను గూర్చి ఆలోచన చేయుట నా అలవాటు కాదు. బదులుగా, ఆయన చేసిన సృష్టిలో నేను దేవుని హస్తమును గుర్తిస్తాను కాబట్టి అది నాకు వెంటనే కలుగు నమ్మకము అయ్యున్నది. ఏది ఏమైనా, దానిలో ఒక నిర్ణయము ఉన్నది కాబట్టి అది చిత్తముతో చేయు కార్యమైయున్నది. ఈ సందర్భములో, పక్షి యొక్క సృష్టికర్తగా దేవుని గుర్తించుట నిర్ణయమైయున్నది.

కాబట్టి, ఏదో ఒక విధముగా, అయితే ప్రత్యక్షముగా లేక పరోక్షముగా, మనము ఆలోచించుటకు, చెప్పుటకు, లేక చేయుటకు ఎంచుకొను ప్రతి పనిలో మన చిత్తము భాగమైయున్నది. ఇది మన జీవితములో ప్రతి నిర్ణయమును తీసుకొనుటకు మనము ఉపయోగించే ప్రావీణ్యత అయ్యున్నది. కాబట్టి, మన నిర్ణయములు మన ప్రభువును సంతోషపరచునవి అయితే, ప్రతి మలుపులోని మన చిత్తమును ఆయనకు సమర్పించుకొనవలసియున్నది. దేవుని వాక్యము ఆజ్ఞాపించు విషయములను మనము ఆశించాలి, మరియు మన చిత్తమును భావార్థకమైన రీతులలో ప్రభావితము చేయుటకుగాను మనలో కార్యము చేయుటకు పరిశుద్ధాత్మకు అనుమతి ఇవ్వాలి. ఫిలిప్పీ. 2:13లో పౌలు వ్రాసినట్లు:

> మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే (ఫిలిప్పీ. 2:13).

మంచిని ఎంచుకొనుటలో ప్రాముఖ్యమైన పాత్రలను పోషించు అనేక అస్తిత్వ ప్రావీణ్యతలను దేవుడు మనకు ఇచ్చాడు అని ఈ పాఠములో మనము చూశాము. వీటిలో ఒకదానినైనా మనము నిర్లక్ష్యము చేస్తే, నిజమైన నైతిక నిర్ణయములను చేయలేని అపాయమును ఎదుర్కోవలసివస్తుంది. అయితే ఈ సామర్థ్యములు మరియు పరిమాణశక్తులలో ప్రతిది ఎలా ఇతరవాటితో సామరస్యము కలిగి పని చేస్తుందో అర్థము చేసుకొనుటకు, నైతికమైన నిర్ణయమును తీసుకొనునప్పుడు యేసు ఈ అస్తిత్వ సామర్థ్యములను మరియు పరిమాణశక్తులన్నిటిని ఉపయోగించిన ఒక సందర్భమును పరిశీలన చేద్దాము. మత్తయి 12:9-13లో మనము ఈ కథనమును చదువుతాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> [యేసు] అక్కడనుండి వెళ్లి వారి సమాజమందిరములో ప్రవేశించినప్పుడు, ఇదిగో ఊచచెయ్యి గలవాడొకడు కనబడెను. వారాయనమీద నేరము మోపవలెనని— విశ్రాంతిదినమున స్వస్థపరచుట న్యాయమా? అని ఆయనను అడిగిరి. అందుకాయన మీలో ఏ మనుష్యునికైనను నొక గొఱ్ఱెయుండి అది విశ్రాంతిదినమున గుంటలో పడినయెడల దాని పట్టుకొని పైకి తీయడా? గొఱ్ఱె కంటె మనుష్యుడెంతో శ్రేష్ఠుడు; కాబట్టి విశ్రాంతిదినమున మేలుచేయుట ధర్మమే అని చెప్పి ఆ మనుష్యునితో నీ చెయ్యి చాపుమనెను. వాడు చెయ్యి చాపగా రెండవదానివలె అది బాగుపడెను (మత్తయి 12:9-13).

ఈ సన్నివేశమును మన పాఠము వెలుగులో చూద్దాము. మొదటిగా, యేసు జ్ఞానమును పొందాడు. తన ఎదుట నిలువబడిన మనుష్యునికి ఊచచెయ్యి ఉన్నదని చూచుటకు మరియు గుర్తించుటకు ఆయన తన అనుభవమును ఉపయోగించాడు. ఆ మనుష్యుని యొక్క చెయ్యిని స్వస్థపరచు లక్ష్యమును నిర్ధారించుటకు మరియు పరిసయ్యులు లేవనెత్తిన ప్రశ్నకు జవాబిచ్చు పలు విధానములను పరిగణించుటకు యేసు తన ఊహను ఉపయోగించాడు.

రెండవదిగా, యేసు తన జ్ఞానమును సమీక్షించాడు. ఆయన ఉపయోగించిన తర్కము విశ్రాంతి దినమున ఒక గొర్రెను కాపాడు అర్థమైన ఆచారము, మరియు ఆయన పరిగణించుచున్న కార్యము, ముఖ్యముగా విశ్రాంతి దినమున మనుష్యుని స్వస్థపరచు కార్యము మధ్య ఒక సాదృశ్యమును వెలికితీసింది. మరియు ఆ మనుష్యుని స్వస్థపరచుట మంచి పని అని ఆయన మనస్సాక్షి నిర్ధారించింది. ఆయన భావోద్వేగములు ఆ మనుష్యుని మీద జాలిపడుటకు దారితీశాయి.

మూడవదిగా, యేసు తన జ్ఞానమును అనువర్తించాడు. తన హృదయములో మంచి చేయుటకు నిర్ధారించుకొనుట ద్వారా ఆయన అనువర్తనమును ఆరంభించాడు. ఆయన బలమైన సమర్పణ దేవునిపట్ల ఉన్నది, మరియు ఆయన కలిగియున్న గొప్ప కోరిక ఆ మనుష్యుని బాగుచేయుట ద్వారా దేవుని ఘనపరచు మరియు మహిమపరచు విధానములో కార్యము చేయుట అయ్యున్నది. చివరిగా, ఆ మనుష్యుని స్వస్థపరచు ఆయన నిర్ణయమును తీసుకొనుటకు మరియు అమలు చేయుటకు యేసు తన చిత్తమును ఉపయోగించాడు.

కాబట్టి, జ్ఞానమును అనువర్తించుట మన నైతిక నిర్ణయములలో చివరి మెట్టు అయ్యున్నది అని మనము చూశాము. అక్కడయే మన హృదయము మన దేవుని పట్ల సమర్పణ కలిగియుండి, ఆయనను మహిమపరచాలని కోరుతుంది. మరియు అక్కడనే మన చిత్తము ఆయన వాక్యము ఆశించు విధముగా ఆలోచించుటకు, మాట్లాడుటకు, మరియు కార్యములను చేయుటకు నిర్ణయమును తీసుకుంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ముగింపు

మంచిని ఎంచుకొనుటను గూర్చిన ఈ పాఠములో, మనలోని పలు అస్తిత్వ ప్రావీణ్యతలను, మన సామర్థ్యములు మరియు పరిమాణశక్తులను, నిర్ణయము-తీసుకొను ప్రక్రియలోని మూడు దశల దృష్ట్యా మనము చూశాము: మనము సమాచారమును సేకరించు జ్ఞానమును సంపాదించు దశ; మనము సమకూర్చిన సమాచారమును విశ్లేషించు జ్ఞానమును సమీక్షించు దశ; మరియు మన నైతిక ఎంపికలకు అనుగుణంగా మనము కార్యములను చేయు జ్ఞానమును అనువర్తించు దశ.

మంచిని ఎంచుకొనుట ప్రతి క్రైస్తవుని యొక్క లక్ష్యమైయుండాలి. మనము మంచి ఎంపికలను చేయాలని కోరతాము కాబట్టి, నీతిశాస్త్రమును అధ్యయనం చేస్తాము. దేవుని సంతోషపరచు నిర్ణయములను ఎలా తీసుకోవాలో తెలుసుకొనుటకు మనము దేవుని వాక్యమును, మన ఆధునిక పరిస్థితులను, మరియు మనలను మనము పరీక్షించుకుంటాము. ఈ పాఠ్యక్రమము అంతటిలో ఈ విషయములన్నిటి మీద దృష్టి నిలపవలసిన ప్రాముఖ్యతను మనము చూశాము. అయితే తుదకు, మన అధ్యయనము అంతా అయిన తరువాత, ప్రతి నైతిక సమస్య అస్తిత్వ నిర్ణయములోనికి నడిపిస్తుంది: మీరు మంచిదానిని ఎంచుకుంటారా? ఈ ప్రశ్నకు మీరిచ్చు జవాబు మీరు నిజముగా బైబిలానుసారమైన నిర్ణయమును తీసుకున్నారో లేదో నిర్ధారిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.